RNI.No. APTEL/2014/57702




Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 | సంచిక : 09 | గుంటూరు | మంగళవారం, మే 13, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



## రష్యా మరో ఆఫర్..

## భారత్‌కు ఎస్-500

- ఎస్-500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది
- దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.
- భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం.





## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి

- ఐఏఎఫ్ అధికారి వెల్లడి
- అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం
- 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నది
- అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు.

# ఏజెన్సీలో గిరిజనులకే వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తాం

- న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరణకు చర్యలు
- గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి
- "1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం
- జీవో నెంబర్ 3 పునరుద్ధరిస్తాం



**అమరావతి**

ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... - మిగతా3లో



## గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్
- అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.
- పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు'
- మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశం

# అత్యవసర పనులూ నాణ్యతగా ఉండాలి

- గేట్ల మరమ్మత్తులు, కాలువల్లో పూడికతీత పనులకు రూ. 344 కోట్లు విడుదల
- ఇరిగేషన్ అధికారులతో జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు
- అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చింది
- నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం



**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా కాలువల్లో పూడిక తీత, గుర్రపుడెక్క, తూటికాడ తొలగింపు, షట్టర్లు, గేట్ల మరమ్మత్తులు, గ్రీజు పెట్టడం వంటి నిర్వహణ పనుల కోసం ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 344 కోట్లు విడుదల చేశారని, ఈ పనులను స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. సోమవారం విజయవాడలో జలవనరుల క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలు, ఎస్ఈలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారాయన. ఈ సమావేశంలో ఇరిగేషన్ - మిగతా3లో

# నర్సుల సేవలు అమోఘం



- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులకు సత్కారం
- నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుంది
- 'విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు.

**అమరావతి**

వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో... రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో - మిగతా3లో




## ప్రతి ఏటా నర్సులకు అవార్డులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం

ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి

కాంట్రాక్ట్ పద్ధతిన త్వరలో 5,300 నర్సింగ్ పోస్టుల భర్తీ

అంతర్జాతీయ నర్సుల దినోత్సవంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

## సంపాదకీయం

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృథా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం. అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి. తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు. ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి. మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి. పసితనం నుండి పుస్తకాలు చదవడం అలవాటు చేయాలి. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల కోసం వారి సొంత లైబ్రరీ ఏర్పాటు చేసుకొనేలా సహాయపడాలి. భారతీయ సమాజం శాస్త్రీయ సమాజంగా ఎదగాలి.

# అరుదైన గొప్ప సినిమా 'పూలే'

'పూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయయాత్రను అడ్డుకోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరం పర సాగుతున్న దశలో 'పూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహాదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని సినిమాను ఆసాంతం నిశ్శబ్దంగా చూసిన ప్రేక్షకులు ముగింపులో చప్పట్లు చరచడం చాలా అరుదు. అలాంటి అరుదైన స్పందనకు కారణం పూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది, అనంత్ మహాదేవన్, ఆయన టీమ్. 'మహాత్మా పూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేదర్కర్ చేసిన రచన ఆధారంగా, ప్రహ్లాద్ కేశవ్ ఆత్రే దర్శకత్వంలో ఆ చిత్రాన్ని నిర్మించారు. 1955లో ఆ మరాఠీ చిత్రానికి రెండవ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో రజత పథకం లభించింది. తెలుగులో ఇప్పటిదాకా పూలేపై ఒక చిత్రం కూడా రాలేదు. చిత్రాల మాట అలా ఉంచి, పూలే రచనలు కూడా వందేళ్లు దాటాకే తెలుగు పాఠకులకు అందుబాటు లోకి వచ్చాయి. మరాఠీ సినిమా 'మహాత్మా పూలే కు' నేటి 'పూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతిరావుది ప్రధానపాత్ర. నేటి 'పూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహాదేవన్ స్త్రీ విద్య పట్ల పూలే దంపతుల దృఢనిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతిరావు పూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడికాలు, కుడిచేయి చచ్చుబడ్డాయి. ఆదశ నుండి తాను చనిపోయే దాక సావిత్రి బాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1887లో సావిత్రిబాయి చనిపోయారు. ఆమె కవయిత్రి కూడా. భర్త ఆశయాలను ఆమె పాటలుగా రాయడమే గాదు. కళాకారుల బృందాలను నియమించి మహారాష్ట్ర అంతటా పాడించారు. 19వ శతాబ్ధంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగుపెట్టడమే పాపంగా భావించే వారు ఆ రోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు ముస్లింల్లో కూడా ఉందని, మతపెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరిస్తున్నారని చూపెట్టడంలో దర్శకుడు మెలుకువ చూపాడు. పూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై పూలేకు పెద్ద నమ్మకం లేవు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు పూలే చేత చెప్పించారు. అయితే తన మొదటి పుస్తకం గులాంగిరి రాసేనాటికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడల పట్ల ఆయనకు అంత స్పష్టమైన అవగాహన ఉన్నట్లు అనిపించదు. విద్యారంగంలో చేపట్టాల్సిన మార్పుల పై హంటర్ కమిషన్‌కు తాను సమర్పించిన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోదు. ఆ సందర్భంగా పూలే బ్రిటిష్ పాలకులపై విమర్శలు కురిపిస్తాడు. వందేళ్లుగా నెలకొన్న బ్రిటిష్ దాస్యం కంటే ఎన్నో వందల ఏళ్ల ముందు నుండి నెలకొన్న శూద్రుల దాస్యంపై తాను పోరాడుతున్నాని పూలే చెప్తారు. పూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. "గులాంగిరి" ముగింపులో పూలే ఈ ప్రశ్నను తానే లేవనెత్తుతారు. సర్వశక్తిమంతుడు, దయామయుడైన భగవంతుడు ఎందుకు ఇంత అసమానతలతో కూడిన ప్రపంచాన్ని సృష్టించాడన్న ప్రశ్నకు, తాను ఇప్పుడు జవాబు చెప్పలేనంటూ పూలే పుస్తకం ముగించారు. అయితే దేవుడికి భక్తుడికి మధ్య బ్రాహ్మణుడు ఎందుకు? అన్న ప్రశ్న మాత్రం లేవనెత్తారు. పూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్లభాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయిభాషగా భావించాడు. సాధారణ జనం మాట్లాడుకునే భాషలోను అదే పద్ధతిలోనే రాయాలనీ చెప్పారు. తన పేరును రాసినప్పుడు 'జో' కు 'య' ఒత్తును తొలగించారు. సాధారణ ప్రజలు 'జో' కు 'య' ఒత్తు జోడించి పలుక లేరు. వారు జోతి అనే పిలుస్తారు. కనుక తన పేరు నుండి 'య' ఒత్తును తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లీషులో సింపుల్ గా 'జెటిఐ' అని రాసుకున్నారు. అలా చూస్తే తెలుగులో వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయనకంటే ముందే పూలే చేపట్టారు. పురోహితుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకెక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్లిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. పూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసు కున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తాడు. బ్రాహ్మణుల తరపు వాదనలు అపహాస్యంగా ఉన్నాయని వ్యాఖ్యానిస్తారు. రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులని అంటున్నారు. పూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు. దళితులు అన్న పదం షెడ్యూల్డ్ కులాల వారికి స్థిరపడక ముందు ఆధునిక భారతదేశంలో దళితులు అన్న పదంపై గందరగోళం ఉండేవి. అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, పూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెడ్తారు. అది వాస్తవ విరుద్ధ భావన. పూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు. 'గులాంగిరి'లో పూలే భారతీయులను రెండే తరగతులుగా ప్రతిపాదిస్తారు. ఒకటి బ్రాహ్మణులు కాగా, రెండవ వారు క్షత్రియులని అంటారు. ఆర్యులైన బ్రాహ్మణులు, బయటి నుండి వచ్చిన వారు. బ్రాహ్మణులు కాని వారంతా క్షత్రియులు దేశ మూలవాసులు అని విశ్లేషిస్తారు. శవాలను పూడ్చడం దక్కన్ సంస్కృతి. తగలబెట్టడం ఆర్యుల ఆచారమని చెప్పారు. ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్తే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు పూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. వందల కోట్లు హీరోకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది మట్టి తప్ప. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలకు ఆశించిన లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చడంలో, మతపర భావోద్వేగాలు రెచ్చగొట్ట డంలో మాత్రం అలాంటి సినిమాలు చాపకింద నీరులాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది. సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం, అ పనే ఇప్పుడు జరుగుతుంది. భవిష్యత్‌లోనూ జరుగుతుంది అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావాహం.

# తొలి వార్తా హారుడు...

నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారియై, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక "ఆదర్శ పాత్రికేయుడు". మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిథి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిథినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను "కలహ భోజనుడు" గా "కలహ ప్రియుడు" గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. "యదార్ధవాది లోక విరోధి". ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రథమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది. మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింప గలుగుతున్నానని చెప్పాడు. పూర్వ కల్పంలో నారదుడు వేదవిదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన



ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్ధానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది – ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్షదుడవై నన్ను పొంద గలవు. – నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు. అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునులతోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు. మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి.. వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచగల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్ధ కామ మోక్షముల యధార్ధ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్యయోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోకహితకారి. వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్థం, ఉత్తరార్థం అని రెండు భాగాలు ఉన్నాయి. పూర్వార్థం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్థంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్పబడింది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# మలేరియా పట్ల అవగాహన ఏదీ?

ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం అత్యవసరం. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్ధం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. సర్ రోనాల్డ్ రాస్ (13 మే, 1857– 16 సెప్టెంబర్, 1932) బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త. ఆయనకు మలేరియా పారసైట్ జీవిత చక్రానికి చెందిన పరిశోధనకు 1902లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. భారతీయ వైద్యసేవలో 1881లో ప్రవేశించి 25 సంవత్సరాలు పని చేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు. 1895 మార్చి 20న ఆయన లండన్ నుండి బయలుదేరి, ఏప్రిల్ 24న సికింద్రాబాదు చేరాడు. కస్టమ్ ఆఫీసులో తన సామాను క్లియర్ కావడానికి ముందే, అతను నేరుగా బొంబాయి సివిల్ హాస్పిటల్ కి వెళ్లి, మలేరియా రోగుల కోసం వెతుకు తూ రక్త నమూనాలు సేకరించడం ప్రారంభించాడు. రాస్ మే 1895 లో దోమల కడుపు లోపల మలేరియా పరాన్నజీవి ప్రారంభ దశలను గమనించి నప్పుడు తన పరిశోధనలో మొదటి ముఖ్యమైన అడుగు వేశాడు. 1896 జూన్‌లో ఆయనను సికింద్రాబాద్‌కు బదిలీ చేశారు. రెండు సంవత్సరాల పరిశోధన వైఫల్యం తరువాత, జూలై 1897 లో అతను సేకరించిన లార్వా నుండి 20 వయోజన "గోధుమ" దోమలను సంవర్ధనం చేయ గలిగాడు. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. రొనాల్డ్ రాస్ భారతదేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో జన్మించాడు. ప్రస్తుతం "మినిస్టర్స్ రోడ్"గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు "సర్ రోనాల్డ్ రాస్ రోడ్" అనేవారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుం ది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయం లో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తు న్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుష లలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. అందులో ... ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మో డియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతు లు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించ వచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కో పిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు. 1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడ గలుగుతారు. మలేరియా బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే.. వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతి రోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడం వల్ల దోమలు రాకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకో వడం, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధక వ్యవస్థ బలోపేతమై, రోగాల బారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి.

అధిక ప్రొటీన్లు ఉన్న పాలు పెరుగు, మజ్జిగ మలేరియా వ్యాధి ఉన్న వారు కణజాలాన్ని అధికంగా కోల్పోవడం వలన మలేరియా ఉన్నవారు తమ ఆహార ప్రణాళిక లో ప్రొటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్ మరియు అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహద పడతాయి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్స్ మరియు నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వ సామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరి నీరు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్ సి సమృద్ధిగా కలిగిన బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్లయిన నారింజ, బత్తాయి, ద్రాక్ష, అనాసపనస, నిమ్మ మొదలైన ఆహార పదార్థాలతో పాటు బి– కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

## గని మేనేజర్ ను శాలువతో సన్మానించిన హెచ్ఎంఎస్ నాయకులు



బెల్లంపల్లి, మే12 (వుదయం ప్రతినిధి) శ్రీ రాంపూర్ ఏరియా ఇందారం ఓసిపి గని మేనేజర్ ఆపరేషన్ గా శంకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం హెచ్ ఎం ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గుండ్ల లక్ష్మన్ కుమార్, ఐకె ఓసిపి పిట్ సెక్రటరి యర్రం శెట్టి సాయి కుమార్, ఐకె 1 ఏ పిట్ సెక్రటరీ కంబాల నర్సయ్య, సెంటర్ కమిటీ సెంటర్ కమిటీ మెంబర్ , దుర్గం లక్ష్మన్, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ , దుర్గం వెంకటేశ్వర్లు, బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.

## మనువాదుల తూటాలకు దళితుల గగనవిజయం గట్టి సమాధానం

చమార్ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన వ్యోమికా సింగ్ గగనతలంలో కీర్తిపతాకం ఎగురవేశారు



దేశానికి దళితులు నమ్మదగినవారు కాదని ఆవేదనతో వ్యాఖ్యానించే మనువాదులకి ఇది గట్టి చెంపదెబ్బ. బహుళ వర్షాలుగా అణచివేతకు గురవుతూ వచ్చిన దళితులు, ఇప్పుడు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను రుజువు చేస్తున్నారు. సామాజిక భీతులు, ఆర్థిక అడ్డంకుల్ని అధిగమిస్తూ, సాధించలేమనే అపోహలకు గాలి కొడుతూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల గగనతలంలో తమ ఔన్నత్యాన్ని చాటిన వ్యోమికా సింగ్, చమార్ (తెలుగులో మాదిగ) సామాజిక వర్గానికి చెందినవారు. చిన్ననాటి నుంచి తాను చూడదలిచిన కలలను పట్టుకుని ముందుకు సాగారు. అన్ని అడ్డంకుల నడుమ భారత వాయుసేనలో స్థానం సంపాదించడంతో పాటు, ఇప్పుడు ఉన్నత స్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి ఘనతలు మనువాద శక్తుల కుట్రలకు గట్టి ప్రత్యుత్తరంగా నిలుస్తున్నాయి. ఇంకా దళితులను లక్ష్యంగా చేసేందుకు ప్రయత్నించే వారు ఈ విజయగాథలచే తలదించుకోవాల్సిందే. ప్రతిఘటనలను ఓర్పుతో ఎదుర్కొంటూ విజయం సాధిస్తున్న యువతకు వ్యోమికా సింగ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆమె జీవితం దేశంలోని పేదలు, బహుజనులు, మహిళలకు దారి చూపించే దీపస్తంభంగా మారుతోంది.

## డివిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ మనవరాలు పుట్టినరోజు వేడుకలు



హనుమకొండ, మే 12(వుదయం జిల్లా ప్రతినిధి) : వైశాఖ పౌర్ణమి భగవాన్ బుద్ధుడు జన్మించిన రోజు ఉపాసకులు దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ మనవరాలు బేబీ దేవాన్షి పుట్టినరోజు కావడం తన పుట్టినరోజును నమ్మిన సిద్ధాంతం ప్రకారం బౌద్ధ పద్ధతిలో తన జన్మదిన వేడుకలు బుద్ధ వనంలో ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని కొనియాడారు తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బుద్ధ వనంలోని భగవాన్ బుద్ధుని కి నివాళులర్పించి బుద్ధమందనం చేసి అనంతరం కేక్ కట్ చేసి చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి బిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, తరాల సందీప్, మిద్దెపాక ఎల్లయ్య, బొమ్మల అంబేద్కర్, పాల రవికుమార్, కొంగర జగన్, జవాజి కిషన్, చిట్యాల బాబు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి (46) ఫిర్యాదులు





రంగారెడ్డి జిల్లా మే12వుదయం (ప్రతినిధి): పజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపుకలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసిస్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలసత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలుఅందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూవెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండాఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 21, ఇతర శాఖలకు 25, మొత్తం 46దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలు పంపిణి



బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మే12వుదయం ప్రతినిధి): (బోడపాటి వరప్రసాద్ )ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉచిత ఉపకరణాలను పంపిణీ చేశారు. సోమవారం రామచంద్రపురం రూరల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని భవితా కేంద్రాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు ఆలింకో సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కే గంగవరం రామచంద్రపురం మండలాల పరిధిలో సుమారు 46 మంది పిల్లలకు ఆలింకో, సమగ్ర శిక్ష ద్వారా వీల్ చైర్లు, ఎలక్ట్రిక్ మోపెట్ లు, బ్రెయిలీ కిట్లు, వినికిడి పరికరాలు తదితరాలను మంత్రి పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అవసరమైన పరికరాలను అందజేసిన ఆ లింకో సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి ప్రతి నెల 15 వేల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అందిస్తుందన్నారు. మంచానికే పరిమితమైన వ్యక్తులకు మరొకరి సహాయం అవసరమవుతున్న నేపథ్యంలో పూర్తిగా ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లుగా భావించి రాష్ట్ర ప్రభుత్వం 15000 రూపాయలు పింఛను అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని సేవా సంస్థలు ముందుకు వచ్చి ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, రామచంద్రపురం ఎంఈఓ వీర రాఘవరెడ్డి కే గంగవరం ఎంఈఓ నాగరాజు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తాళ్లపొలం -ఆదివారపు పేట రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనతాళ్లపొలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆదివారపుపేట వరకు కోటి రూపాయల అంచనా విలువతో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆదివారపు పేట గ్రామంలో శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించి త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ ఈ యేసురత్నం రామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి ఆదివారపు పేట సర్పంచ్ దొరబాబు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం.

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



నాగర్ కర్నూల్ మే 12 (వుదయం ప్రతినిధి)సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మే నెల 18వ తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకంనకు సంబంధించిన పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన,చెంచు ప్రజల మెరుగైన జీవనం కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నల్లమల అటవీ ప్రాంతంలోనీ అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఇందిరా సౌరగిరి జల వికాస పథకం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ...... మాచారం గ్రామంలో చెంచు ప్రజలు సాగు చేసుకుంటున్న ROFR పట్టా భూములలో 50 ఎకరాల విస్తీర్ణంలో గల 13మంది రైతులకు చెందిన భూములలో జిల్లా భూగర్భ జల శాఖ అధికారులు సర్వే చేసి సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరిగిందని అన్నిటిలోనూ పుష్కలంగా నీరు లభించిందని, రెడ్కో అధికారులు వాటికి సౌర విద్యుత్ అందించే ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లా ఉద్యానవన శాఖల అధికారులు పండ్ల మొక్కలు నాటడానికి మార్కింగ్ చేసి గుంతలు తీసే పనులు చేపడుతున్నారని, తెలియజేశారు. ఆర్ అండ్ బి అధికారులు హెలిపాడ్ సిద్ధం చేయడం, ముఖ్య మంత్రి సభా వేదికను ఏర్పాటు చేసే పనులను చేపడుతున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ,పంచాయతీ రాజ్ డీటీడీఓ, మిషన్ భగీరథ, రెవెన్యూ అధికారులు, తమకు కేటాయించిన పనులను చేపడుతున్నట్లు తెలియజేశారు. సంబంధిత శాఖ అధికారులందరూ పూర్తి సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు, డి టి డి వో ఫిరంగి,భూగర్భ జల శాఖ ఎడి దివ్య జ్యోతి, డిపిఓ రామ్మోహన్ రావు, ఉద్యానవనశాఖ అధికారులు వెంకటేశం,జగన్, మిషన్ భగీరథ అధికారులు సుధాకర్, ఆర్ అండ్ బి అధికారులు నాగలక్ష్మి,జలంధర్, ఆర్ డబ్ల్యూ ఎస్.అధికారిని హేమలత , రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మే12వుదయం (ప్రతినిధి): (బోడపాటి వరప్రసాద్ ) ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న నర్సులు సేవలు వెలకట్టలేని వని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులను ఆయన ఆసుపత్రి సూపర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం గారు మాట్లాడుతూ నర్సుల ఆరాధ్య దైవం 'ఫ్లోరెన్స్ నైటింగేల్ ' జన్మదినం సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లేడీ విత్ ది లాంప్ గా పేరు గాంచిన "ఫ్లోరెన్స్ నైటింగేల్" సేవలు నేటితరం నర్సులు అందరికీ ఆదర్శనీయమని, రోగుల ఆరోగ్య పరిరక్షణలో మీ సహకారం మరువలేనిదన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నర్సులు ప్రేమ,దయ, కరుణ, జాలి కలిగి ఉండాలన్నారు. ప్రతి రోగిని కంటికి రెప్పలా,ఒక అమ్మలా కాచి కాపాడుతున్నారని ప్రశంసలు కురిపించారు. కరోనా వంటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా లక్షలాది ప్రాణాలు నిలిపారని కొనియాడారు. అనంతరం పలువురు నర్సులను పూలమాలలు, దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ చక్రధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ జయప్రదలు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది మా నర్సులు– మన భవిష్యత్తు అనే నినాదంతో వారి సంరక్షణ, ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## కార్మిక చట్టాలు రద్దుపై కేంద్ర ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా సమ్మె



మధిర మే 12 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చి వాటి అమలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది కాబట్టి ఆ యొక్క చట్టాలను అమలు చేసి కార్మిక వ్యవస్థను నిర్వరియం చేయటం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ కుట్రను అమలు చేయాలని చేస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం యొక్క నిరంకు శత్వానికి వ్యతిరేకంగా భారతదేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్ లు ఈనెల 20వ తారీకు సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క సమ్మె కు సంబంధించి 12 తేదీ సోమవారం నుండి ప్రతిరోజు సమ్మెకు సంబంధించిన కార్యచరణ విధి విధానాల సంబంధించి మధిర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి కోరంపల్లి చంటి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ అఖిలపక్షం సమావేశానికి అన్ని ట్రేడ్ యూనియన్ సంఘాల మద్దతు ప్రకటించాయి వివిధ పార్టీల ట్రేడ్ యూనియన్ల నాయకులు హాజరై సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నుండి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, ఏఐటియుసి నుండి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు, సిపిఎం సిఐటియు నుండి రాష్ట్ర కార్యదర్శి శీలం నరసింహారావు, కర్నాటి రామారావు, ఐఎన్టీయూసీ మధిర పట్టణ అధ్యక్షుడు ఎస్కే బాజీ ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు ధారా బాలరాజు, ఐలూరి సత్యనారాయణ రెడ్డి, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, చిలువేరు బుచ్చిరామయ్య, అద్దంకి రవి కుమార్, నిడమానూరు వంశీ, పాటిబండ్ల సత్యంబాబు, ఓట్ల కొండలరావు, పడికంటి మురళి, పాపినేని రామ నర్సయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, బాణావత్ రమణా నాయక్, సూర్యదేవర కోటేశ్వరరావు, మైలవరపు శ్రీలక్ష్మి, బాహటం వనజ ఎస్ కే జానీ, మైలవరపు చక్రి, మాగం ప్రసాద్, కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మట్టపల్లి అఖిలభారత పద్మశాలి సంఘం అన్నదాన సత్రం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా హుజూర్నగర్ గ్రామానికి చెందిన చిన్నం వీరమల్లు



మేళ్లచెరువు/ హుజూర్నగర్మే 5 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయము నందు ఉన్నటువంటి అఖిల భారత పద్మశాలి సంఘం నూతన కార్యవర్గమును సోమవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా హుజూర్నగర్ గ్రామానికి చెందిన చిన్న వీరమల్లును ఎన్ను కోవటం జరిగింది. మేళ్లచెరువు గ్రామానికి చెందిన సామిలేటి రంగారావు, గుంటి ప్రసాదు, పిల్లలమర్రి శ్రీనివాసరావు మరియు ఇతర గ్రామాలకు చెందిన మరి కొంతమందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు,హుజూర్నగర్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ ,కొదాడ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగరి. నర్సింహారావు, జిల్లా పద్మశాలి సంఘం కార్యదర్శి గోనె అంకయ్య, నియోజకవర్గ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పిండిపోలు రామచంద్రయ్య, గౌలి వేంకటేశ్వర్లు గారు తదితరులు పాల్గొన్నారు.

## హాథిరాం బాబా విగ్రహప్రతిష్ఠాపన

బోథ్, మే12వుదయం (ప్రతినిధి): నార్నూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మందిరం వార్షికోత్సవం నేపథ్యంలో గణపతి, గరుడ, హాథిరాం బాబా విగ్రహాలను భక్తులు ప్రతిష్ఠాపించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు వందల సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెళ్లయిన జంటలు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఆడే విశ్వనాథ్, మహేందర్, సురేష్, తులసీదాస్, భారత్ తదితరులున్నారు.

## ఈనెల 24న జిల్లా బందును జయప్రదం చేయండి

నిర్మల్, మే12వుదయం (ప్రతినిధి): ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మామడ మండల్ న్యూ సాంగ్ బీడీ ఫ్యాక్టరీలో సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా TUCI రాష్ట్ర కార్యదర్శి కే. రాజన్న. మాట్లాడుతూ అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. ఇందులో మనోహర్. రాజేందర్. జనార్ధన్. అక్బర్. గంగాధర్. లింగన్నలు ఉన్నారు.

## కృష్ణా నది పరిరక్షణ మన బాధ్యత

మక్తల్, మే12వుదయం (ప్రతినిధి): జనసేన ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ బోలి శెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న కృష్ణా జల యాత్ర కార్యక్రమాన్ని కృష్ణ మండల తంగడిలో మక్తల్ జనసేన నాయకులు నిర్వహించారు.

ఈ యాత్ర కృష్ణానదిని కాలుష్యం, ఆక్రమణల నుంచి కాపాడి భావితరాలకు సురక్షితంగా అందించడమే లక్ష్యమని వారు అన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఈమేరకు అవగాహన కల్పిస్తూ నది పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

## పారిశుధ్యంపై అధికారుల నిర్లక్ష్యం

ఆదిలాబాద్, మే12వుదయం (ప్రతినిధి): నార్నూర్ మండలంలో గత 6 నెలల నుంచి కొనసాగుతున్న ప్రత్యేకాధికారి పాలనలో అధికారులు పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేవలం ఉన్నతాధికారులు పర్యటనకు వచ్చినప్పటికే వారు మురికి ప్రాంతాలను శుభ్రపరుస్తున్నారు. స్థానిక వైన్స్ ప్రాంతంలోని గల కాలువ చెత్తతో పూర్తిగా నిండిపోయింది. అధికారులు వెంటనే చెత్తను తీసి పారిశుధ్య పనులను దృష్టి సారించాలని స్థానికులు కోరారు.

## సీపీఐ పార్టీలో చేరిక

చెన్నూరు, మే12వుదయం (ప్రతినిధి): చెన్నూర్ మండలం నాగపూర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సూత్రం నారాయణ సీపీఐ పార్టీలో చేరారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ బుధవారం ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిర ఇండ్లు మంజూరు చేయాలి...

## ఎంపీడీఓ కు వినతి పత్రం సమర్పించిన కథలాపూర్ మండల బిజెపి నేతలు



కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ ని కలిసి మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసా న్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కంటి సత్యనారాయణ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు గాంధారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ నరేండ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి మల్యాల శ్రీకర్ కోరుట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# దేవాపూర్ లో బుద్ధ జయంతి వేడుకలు



కాసిపేట మే 12 (వుదయం విలేకరి)కాసిపేట మండల కేంద్రం లోని దేవాపూర్ పంచాయతీ పరిధి అంబేద్కర్ భవన్ లో వైశాఖ పౌర్ణమి బుద్ధ జయంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం బుద్ధిష్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్ధుని విగ్రహాని పువ్వులతో అలంకరించి దీపాలు వెలిగించి ఘన నివాళులు అర్పించారు బుద్ధ వందనం ప్రార్థన చేశారు అనంతరం సామాజిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు మాట్లాడుతూ తథాగతుడు సిద్ధార్థ గౌతమ బుద్ధుడు సకల రాజ్య పరిపాలనను సకల సంపదలను త్యాజించి ధ్యాన సాధన చేసిఅనంతమైన జ్ఞానోదయాన్ని పొంది మానవుల కష్ట దుఃఖాలకు కారణం కోరికలే నాని అష్టాంగ మార్గాలు పంచ శీలలు సమాజానికి బోధించిన జ్ఞాన దాత అని అన్నారు బుద్ధుడు బోధించిన అహింస సన్మార్గాన్ని మన నిత్య జీవితంలో అనుసరించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే సమాజ శాంతి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి బాపు అంబేద్కర్ సంఘం కోశాధికారి వడ్లూరి మల్లేష్ అంబేద్కర్ సంఘం మండల నాయకులు మద్దివేని చిన్న భీమయ్య సామాజిక చైతన్య వేదిక ముఖ్య సలహాదారు సుంకే రాజమౌళి మాజీ ఎంపీటీసీ రజిని పాలేకర్ బుద్ధిస్టూ సొసైటీ మహిళ నాయకురాలు కొమ్ముల రజిత మహిళ నాయకురాలు గోడిసెల సతీష్ రామెల్ల వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సేవలో మేయర్...



కుత్బుల్లాపూర్, మే 12,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ఆంజనేయ స్వామికి లక్ష తమలపాకుల పూజ, పూర్ణాహుతి, హారతి మంత్ర పుష్పం పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సభ్యులు, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ గ్రౌండ్ కి సదుపాయాలు కల్పించాలని ప్రజావాణిలో దరఖాస్తు



కాసిపేట మే 12 (వుదయం విలేకరి) కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల కేంద్రంలోని ముత్యం పల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రికెట్ గ్రౌండ్ లో లైటింగ్, చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రౌండ్ కమిటీ అధ్యక్షుడు బోయినీ తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు సింగరేణి అధికారులు చొరవ చూపి గ్రౌండ్ కి కావలసిన




సదుపాయాలు పెంచాలని కోరారు కార్యక్రమం లో సాయి చిన్న, అశోక్,అజయ్,ఉమా కాంత్ ఆకుమల్ రాజ్ రాజన్న సామల ఉన్నారు

# వుదయం వార్తకు స్పందించిన కోదాడ మున్సిపల్ అధికారులు


వుదయం
Hyderabad 11 May 2025 Page 7

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న స్వీట్ తయారీ దారులు



కోదాడ టౌన్ మే 12(వుదయం) కోదాడ పట్టణం లో కల్తీ నూనెలతో తినుబండారాలు తయారు చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే వార్తా కథనం వుదయం తెలుగు దిన పత్రికలలో రాగా స్పందించిన కోదాడ మున్సిపల్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. గడువు ముగిసిన పారబోయకుండా నిల్వ ఉంచిన స్వీట్స్ ను మున్సిపల్ వాహనం లో డంపింగ్ యార్డుకు తరలించారు.అనంతరం కళాయిలో ఉన్న పాడైపోయిన నూనెను పారబోసి ప్రసన్న స్వీట్ షాప్ యజమానికి ఐదు వేల రూపాయలు జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ యం సురేష్ తెలిపారు. కచ్చితం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనుమతి ఉండాలని లేకుంటే కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఆయన వెంట సిబ్బంది రాజయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురం సబ్ స్టేషన్ లో నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు



మధిర మే 12 (వుదయం ప్రతినిధి) సిరిపురం సబ్ స్టేషన్ పరిధిలో రైతుల వ్యవసాయ విద్యుత్ వాడకంతో వేసవి తీవ్రతతో గరిష్ట స్థాయిలో విద్యుత్ వాడకం పెరగడంతో అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 3.15 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫారం స్థానంలో 53 లక్షల రూపాయల వ్యయంతో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫారం ను సోమవారం ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఖమ్మం సర్కిల్ పరిధిలో అధిక విద్యుత్ లోడ్ పెరిగిన సబ్ స్టేషన్ ల నందు అధిక లోడు కలిగిన నూతన విద్యుత్ పవర్ ట్రాన్స్ ఫారములు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, ఎంఆర్ టి డిఈ బద్రుపవర్, మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ, ట్రాన్స్ ఫారమ్స్ ఏడిఈ రాందాస్, మధిర రూరల్ సెక్షన్ ఏఈ ఎస్. మైథిలి, రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ సిబ్బంది గౌస్, శ్రీనివాస్, వెంకటేశ్వరావు నాగరాజు, బాబు సాహెబ్, నవీన్ మరియు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం పాల్గొన్నారు.

# లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏనుగు మనోహర్ రెడ్డి



కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుబ్బడ గ్రామంలో కోడిన కోరిక తీర్చే కొంగుబంగారంగా నిలిచే దుంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతర కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏనుగు మనోహర్ రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుందారపు సౌజన్య గంగాధర్ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా వేణుగోపాల్ వీడిసి సభ్యులు అంబటి జలంధర్ తీగల నరేష్ పుడుగుల ఓంకార్ చెదలు నరేష్ మిట్టపల్లి శ్రీనివాస్ కాసారపు జలంధర్ శ్యామ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అమర జవాన్లకు ఘనంగా నివాళు లర్పించిన ఉపాధి హామీ కూలీలు



సత్తుపల్లి / వేంసూరు మే 12 (వుదయం ప్రతి నిధి) అమర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించిన ఉపాధి హామీ కూలీలు ఉగ్రవాదాన్ని అనిచి వేయడానికి ఆపరేషన్ సింధూర్ నిర్వహిస్తున్న భారత సైన్యానికి వేంసూరు మండలం అడసర్లపాడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు సంఘీభావం తెలిపారు సోమవారం పనిచేస్తున్న ప్రదేశం వద్ద జాతీయ జెండాలను చేత పట్టి నినాదాలు చేశారు యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లు మురళి నాయక్ సచిన్ యాదవ్ కు నివాళులర్పించారు వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబాలకు ప్రాగడ సానుభూతి తెలిపారు తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా యుద్ధంలో విరోచితకంగా పోరాడుతున్న వీరులకు కన్న తల్లిదండ్రులకు పాదాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాసర సామిరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ పుష్పావతి 270 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం





లింగంపల్లి మే12వుదయం (ప్రతినిధి): శేర్లింగంపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గల పద్మా అపార్ట్మెంట్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్స వాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో సేవా తత్పరత కలిగిన పవిత్రమైన వృత్తి నర్సింగ్ అని ఆయన తెలిపారు. డాక్టర్లు వైద్యం చేస్తే రోగులకు వారు కోలుకునేంతవరకు పూర్తి అంకిత భావంతో సేవ చేస్తారని ఆయన కొనియాడారు. అంతేకాకుండా రోగులను ప్రేమిస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపడంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని ఆయన తెలిపారు.

అటువంటి నర్సులకి శుభాకాంక్షలు తెలివి పరుస్తూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకోవడం, వారి పట్ల స్నేహభావాన్ని పెంపొందించుకోవటం మనందరి కర్తవ్యం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకరాలు సైంటికేల్ చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలు మరియు అంకిత భావం పై పలువురు ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ మన నర్సులు, మన భవిష్యత్తు అనే నినాదంతో వారి సేవలు మనం గుర్తించాలని పలువురు వక్తలు సూచించారు. రోగాలకు ఔషధం ఎంత ముఖ్యమో వారు కోలుకోవడానికి నర్సుల సేవ అంతే ముఖ్యమని రామస్వామి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ వైద్యశాల నిమ్స్ మరియు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి, కొండాపూర్ ఏరియా ఆసుపత్రి, పలు ఆసుపత్రుల సేవ సిబ్బంది సుమారు 80 మంది నర్సులకు ఉత్తమ నర్సుల పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవానంద్ యాదవ్, జనార్ధన్, అమ్మయ్య చౌదరి ,కొండల్ రెడ్డి ,బాలరాజు విజయలక్ష్మి ,నాగమణి, జివి రావు ,సత్యనారాయణ, ప్రేమ్ సింగ్, మల్లేష్, ఖాదర్ మోయినుద్దీన్, శివ సామి రెడ్డి ఇమామ్, పాండు ,సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోధూర్ లో బుద్ధ పూర్ణిమ వేడుకలు...



మెట్ పల్లి మే 12 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామంలో కళాశక్తి గోధూరు ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉన్న బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంపిణీ చేసి బుద్ధ పూర్ణిమ వేడుకలు నిర్వహించారు ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సినీ నటులు గోధూరు మురళి మాజీ ఎంపీపీ జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి విడిసి అధ్యక్షులు ఎడపల్లి స్వామి మెటుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ బండి రాజేష్ ఇంద్రాల గంగాధర్ రాజేందర్ బూరం నారాయణ తెలుకంటి గంగాధర్ నర్సయ్య సాత్పడి పురుషోత్తం కోటగిరి క్రాంతి కుమార్ రొయ్యల సత్యం బూరం మురళి కాంప్లెక్స్ స్కూల్ సమ్మర్ క్యాంప్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి ఏరియా లో డైరెక్టర్ పర్యటన



బెల్లంపల్లి, మే12 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ఏరియాలో సోమవారం రోజున కె వెంకటేశ్వర్లు ( డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పా ) బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి తో కలిసి బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. మొదట సి హెచ్ పి వద్ద బొగ్గు రవాణా, నిల్వల గురించి సిబ్బంది తో మాట్లాడారు.

కన్వేయర్ బెల్టులను, కోల్ యార్డులను పరిశీలించి నిల్వ సామర్థ్యం ,వ్యాగన్ లోడింగ్ విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఖైరిగుర %ాజ% వద్ద పని స్థలాలను తనిఖీ చేశారు. బొగ్గు నిల్వలు, వర్షాలు కురిస్తే తీసుకోబోయే ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. వట్టి వాగు పై నిర్మిస్తున్న రక్షణ కట్ట పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత గా చేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు చెప్పారు. నెలరోజుల్లో కట్ట నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం జిఎం కార్యాలయం లో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతి ని సమీక్షించారు.. రానున్న వర్షాకాలంలో ఉత్పత్తి, ఉత్పాదకత విషయంలో ఏరియా అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్ , సెక్యూరిటీ అధికారి ఎన్ ఉమాకాంత్, డి జి ఎం (సివిల్) ఎస్ కె మదీనా బాషా, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న,సి హెచ్ పి ఇంచార్జి పి శ్రీనివాసరెడ్డి, మేనేజర్ జె శంకర్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్

వేములవాడ, మే12వుదయం (ప్రతినిధి): వేములవాడ రాజన్నను సోమవారం తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీరాజ రాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణమడపంలో అర్చకుకు వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఈఓ కె. వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఖమ్మం, మే12వుదయం (ప్రతినిధి): ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్లు మువ్వా విజయబాబు, రాయల నాగేశ్వరరావు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలి మృతి

జహీరాబాద్, మే12వుదయం (ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలి మహిళ గుండెపోటుతో మృతి చెందిందని తోటి ఉపాధి కూలీలు తెలిపారు.

సోమవారం ఉదయం ఆమె ఉపాధి హామీ కూలి వెళ్లడంతో పని స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాట్లను పరిశీలించిన డీఈఓ

ఆందోల్, మే12వుదయం (ప్రతినిధి):సంగారెడ్డి పట్టణంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ ఏర్పాట్లను డీఈఓ వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 30వ తేదీ వరకు మూడు విడతల్లో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని అని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంవో బాలయ్య, సీఎంవో వెంకటేశం , మండల విద్యాధికారి విద్యాసాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ టీచర్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్



తిరుపతి, మే 15,2025: కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, కోటక్ మహీంద్రా గ్రూప్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యతకార్యక్రమాల అమలుకు అధికారం కలిగిన ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్లో తన ప్రతిష్ఠాత్మక టీచర్ కెపాసిటీ-బిల్డింగ్ ప్రోగ్రామ్ క్షమత ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఉపాధ్యాయులు పాఠశాల నాయకుల కోసం రూపొందించిన ఈ కార్యక్రమంలో భాగంగా, తమ ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ను కూడా ప్రారంభించింది. ఈ వినూత్న చొరవ డిజిటల్ విద్యా ప్రారంభంలో గణనీయమైన ముందడుగు వేసింది. ఇది నాణ్యమైన బోధనా వనరులు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అవకాశాలను నేరుగా విద్యావేత్తల స్మార్ట్ఫోన్లలో అందుబాటులోకి తీసుకువస్తుంది. మొత్తం 186 ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీపాఠశాలలు మరియు 108 మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలల్లో కార్యక్రమం అమలులోకి రానుంది. రాబోయే కొన్ని నెలల్లో, యొక్క కెపాసిటీ బిల్డింగ్ వర్క్షాపులు రాష్ట్రవ్యాప్తంగా 1,600 మంది అంకితమైన విద్యావేత్తలను ఒకే వేదికపై తీసుకువస్తాయి. ఈ వర్క్షాపులు స్వీయ నాయకత్వ సామర్థ్యాల అభివృద్ధి కోసం ఉద్దేశపూర్వకంగా డిజైన్ చేయబడిన అనుభవాలపై కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ %-% ఫ్యూచర్ రెడినెస్ పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరిస్తాయి. ఈ కార్యక్రమం పాఠశాలలు సమాజాల్లో స్కేలబుల్ ఫలితాలను అందించే విధంగా రూపొందించబడింది. ఇది అవసరాల ఆధారంగా, స్కేలబుల్ రూపంలో, విభిన్నమైన పరిష్కారాలను అందిస్తూ, క్యాస్కేడింగ్ ప్రభావాన్ని కలిగించే సామర్థ్యం కలిగి ఉంది. డాక్టర్ గణేష్ రాజా, సిఇఒ, కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇలా అన్నారు, "విద్యా పరివర్తన దిశగా మన ప్రయాణంలో యాప్ ఒక మైలురాయి. ఇది కేవలం ఒక అనువర్తనం కాదు %-% విద్యావేత్తలు అభ్యాసకుల్ని సమానంగా శక్తివంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన, శక్తివంతమైన, అనుకూలమైన స్కేలబుల్ వ్యవస్థ. డాక్టర్ ఫర్హీజ్ పంతకీ, హెడ్, కెపాసిటీ బిల్డింగ్ ప్రాజెక్ట్ ఇలా అన్నారు, "21వ శతాబ్దపు అభ్యాసకులకు కేవలం సమాచారమే కాదు, ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రం, డిజిటల్ మనస్తత్వం, సంభాషణా ఆంగ్ల నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసంతో తమను తాము నడిపించుకునే సామర్థ్యం అవసరం. కార్యక్రమం, అట్టడుగు స్థాయి అనుభవాలతో రూపుదిద్దుకున్నదిగా, ఈ రోజుల్లో ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం నిర్వహించాల్సిన పనులతో ఇప్పటికే బరువు బారిన పడుతున్నారు. పనిభారం తగ్గించడమే కాక, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వ్యక్తులను తయారుచేయడంలో వారికి ఒక కొత్త అర్థాన్ని మరియు గర్వాన్ని అందిస్తుందన్నారు.

# తెలంగాణలో కొత్త రాజకీయ ధర్మయుద్ధానికి శ్రీకారం కుల మతాలకతీతంగా ప్రజల కోసం




పెద్దపల్లి జిల్లా: మే,12, (వుదయం ప్రతినిధి) పోరాడే సద్భావన వేదిక ఏర్పాటు దిశగా మేధావుల పిలుపు తెలంగాణ రాజకీయ వేదికపై ఓ కొత్త శక్తి అభివృద్ధి చెందబోతోంది. ఇది ప్రస్తుత రాజకీయ పార్టీలకు భిన్నంగా, ధర్మబద్ధమైన పాలన కోసం ఏర్పడుతున్న ఉద్యమం. సామాన్య ప్రజల కోసం, న్యాయం కోసం, విలువల రాజకీయాన్ని మళ్ళీ ప్రజల ముందుకు తీసుకురావాలన్న సంకల్పంతో ఈ వేదిక రూపుదిద్దుకుంటోంది. "రాజకీయం అనేది వారసత్వంగా పొందే అంశం కాదు. ఇది ప్రజల సేవకు అంకితమై ఉండాలి" అనే నినాదంతో, ఈ వేదిక ప్రజల్లో చైతన్యం సృష్టిస్తోంది. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చేలా జనజాగరణ ప్రారంభమైంది. రాజకీయాన్ని ఉద్యోగంగా, లాభదాయక వ్యాపారంగా మార్చినవారికి గుణపాఠం చెబేందుకు ఈ వేదిక సిద్ధమవుతోంది. ప్రతి కుటుంబం నుంచి ఒక్కరు రాజకీయ పోరాట యోధులుగా ఎదగాలన్న పిలుపునిస్తోంది. ప్రజల పాలనను నిజమైన ప్రజాధికారంగా మార్చాలన్న లక్ష్యంతో, ఈ ఉద్యమం ప్రజల శక్తిని కేంద్రంగా చేసుకొని ముందుకు సాగుతోంది. పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరాన్ని ఈ వేదిక ప్రత్యేకంగా హైలైట్ చేస్తోంది. "ప్రభుత్వాధికారుల నియమావళిని ప్రజల ముందే నిర్ణయించాలి" అనే ఆశయంతో ఈ ఉద్యమం సమర్థ కార్యాచరణకు సిద్ధమవుతోంది. ఇది రాజకీయ వ్యవస్థను శుద్ధి చేసే దిశగా ముందడుగు. ఈ సద్భావన వేదికకు కట్కూరి సందీప్ మద్దతు ప్రకటించారు. ఆయన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కూడా. "ప్రజల గుండెల్లో ధర్మసింహాసనం, పోరాటమే మార్గం %-% ప్రజలే బలగం" అనే నినాదాలతో ఈ వేదిక ముందుకు సాగుతోంది. "న్యాయం మారునీతిగ మారును గాని అన్యాయం ఎంతకాలమైనా నిలబడదు" ఈ నమ్మకంతో తెలంగాణలో ఓ కొత్త ధర్మయుద్ధం ప్రారంభమవుతుంది.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





మెట్ పల్లి మే 12 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు విచ్చేసి గౌడ సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అన్నారు పాపన్న తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను మొగలులను ఎదిరించారన్నారు 17 శతాబ్దంలోనే పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాడారన్నారు నాటి పాలకులను ఎదిరించి సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు స్వయంగా సొంత రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని పాలన సాగించారన్నారు ఛత్రపతి సమకాలికుడిగా గుర్తింపు పొందాడని శివాజీ ముస్లిం పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాటం చేసాడో పాపన్న తెలంగాణాలో ముస్లిం పాలన అంతానికి పోరాటం చేసారన్నారు 1724 వరకు మొగల్ చక్రవర్తి అయిన ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడారని పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయదుర్గాలు నిర్మించాడన్నారు సాధారణ వ్యక్తి నుంచి రాజుగా ఎదిగి అనేక కోటలను స్వాధీనం చేసుకున్న వ్యక్తిగా బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచారన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.

**-425 మంది భక్తులకు అన్నప్రసాద పంపిణీ.**


నాగర్ కర్నూల్ మే 12(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో వైశాఖమాసం పౌర్ణమి సందర్భంగా సోమవారంనాడు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 12మంది దంపతులతో సామూహికంగా భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు మరియు వారికి దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధిస్తాయని,విశేషంగా పుణ్య ఫలితం భక్తులకు అందుతుందని రామాలయం ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు. ఆలయంలో ప్రతి నెల పౌర్ణమి రోజు వ్రతాలు నిర్వహిస్తున్నారని,విశేష అభిషేకం,శివభిషేకపూజలు నిర్వహించారు. భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గంలో పొందుటకు,దోష నివారణ జరుగుటకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం , పూజలు,వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని వారి ఆపదలు తొలగి,కోరికలు నెరవేర్చే విధంగా స్వామి అనుగ్రహిస్తాడనీ ఆయన తెలిపారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో పరమశివుని భక్తులు దర్శించుకున్నారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారికి సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,సాయి భక్తులు స్వామి వారిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు.భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన



సామూహిక భోజనాలలో 425మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ ,అర్థం రవీందర్,టి.మల్లేష్,గొల్ల రాములు,రమాదేవి,రత్నమాల,శారద,నేష నారాయణ,శివ,పుల్లయ్య, బాలస్వామి,చారి,నరసింహ గౌడ్,సాయిభక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జలడుగు సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల సమన్వయ నూతన కమిటీ ఏర్పాటు.

కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర జలకడుగు సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల సమన్వయ కమిటీ సమావేశం సోమవారం కోరుట్ల పట్టణ ఐబి గెస్ట్ లో ఏర్పాటు చేశారు ఇట్టి సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు తెలంగాణ రాష్ట్ర జిలకడుగు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కోరుట్ల పట్టణానికి చెందిన చెరుకు సమ్మయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వేములవాడ పట్టణానికి చెందిన కట్కూరి కాళీ కరీంనగర్ పట్టణానికి చెందిన జమ్మిండ్ల రాజు ప్రధాన కార్యదర్శులుగా సిద్దిపేటకు చెందిన జల్లి యేసు మజ్జిగ వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలుగా సిద్దిపేట కు చెందిన జిల్లా పద్మ ఉపాధ్యక్షురాలుగా వేములవాడ కు చెందిన గుర్రపు కోనమ్మ ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ కు పట్టణానికి చెందిన దొంతి మంగ యూత్ విభాగం అధ్యక్షులుగా కరీంనగర్ పట్టణానికి చెందిన మామిళ్ల బ్రహ్మయ్య ఉపాధ్యక్షులుగా సిద్ధిపేట కు చెందిన అబ్బుల్లా వీరస్వామి ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ కు చెందిన విష్ణు సత్యనారాయణ కార్యదర్శిగా కరీంనగర్ కు చెందిన జమీన్ల మహేష్ కోశాధికారిగా కోరుట్ల పట్టణానికి చెందిన వీరభద్ర శేఖర్ కార్యదర్శి గా సిద్దిపేట కు చెందిన జల్లి మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



# నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి






ఖానాపూర్,మే 12(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటు పడాలని,నిత్యం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు.సోమవారం జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో శిక్షణకు వచ్చిన ప్రజా ప్రతినిధులతో,నాయకులతో కలసి యోగ చేశారు.అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పాదయాత్ర నిర్వహించారు.జై బాపు, జైబాపు,జై సంవిధాన్ నినాదాలతో హోరెత్తించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్, ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ లు మాట్లాడుతూ.నిత్యం పరిసరాల చుట్టూ శుభ్రత పాటించాలన్నారు.రోగాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మహాత్మా గాంధీ,రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.రాజ్యాంగమే మనకు రక్షణ కవచమని,రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు.బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జీలు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రే బాధ్యత వహించాలి

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి మే 12 (వుదయం ప్రతినిధి) ఇసుక లారీలతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు మంథని ఎమ్మెల్యే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన తుల్సేగారి రాజలింగు కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికిన మంత్రి 17 నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 17 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే అనేక మంది బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక లారీ ప్రమాదాలకు మంత్రి బాధ్యత వహించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్. ఆర్ మెమోరియల్ వాలీబాల్ పోటీల విజేత నేరేడిగొండ జట్టు





రామకృష్ణాపూర్/మే 12 (వుదయం ప్రతినిధి) స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్.ఆర్ మెమోరియల్ ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు ముగిసాయి. ఫైనల్ కి చేరిన నేరడిగొండ ధర్మారావుపేట జట్ల మధ్య జరిగిన పోటీలో రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. నేరడిగొండ జట్టు తుది పోరులో విజేతగా నిలవగా ధర్మారావుపేట జట్టు రెండవ స్థానంతో సరిపెట్టుకొంది. ఆదిలాబాద్, మంచిర్యాల జట్లు మూడవ, నాల్గవ స్థానంలో నిలిచాయి. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు వీరారెడ్డి, రామ్మూర్తి, వసుధ హాస్పిటల్ డైరెక్టర్ ప్రశాంత్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో రాణించడంతో పాటు ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలుగా నిలిచిన నేరడిగొండ జట్టుకు మొదటి బహుమతిగా 20,000 క్యాష్ మనీ,రెండవ బహుమతి ధర్మారావుపేటకు 10,000 ,మూడవ బహుమతి ఆదిలాబాద్ జట్టుకు 5,000 , నాల్గవ బహుమతి మంచిర్యాల జట్టుకు 3,000 , రూపాయల క్యాష్ మనితో పాటు షీల్డులను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి శ్రీనివాస్, విద్యాసాగర్ రెడ్డి, ఆర్ఐ శేఖర్ బాబు, పిఈటి లు బెల్లం శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, కుమార్, రంజిత్, నాగులు, రాజేశం, కంబాల కుమార్, శివ, పాల్గొన్నారు

# దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



మే 12 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలంలో పర్యటించిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ నల్లివారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నల్లబోతుల వెంకన్న ను, నల్లబోతుల వసంతరావు ను పరామర్శించారు దమ్మపేట మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన తాళ్ల శంకర్ కుమారుని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం మందలపల్లి సెంటర్ నుంచి దమ్మపేట శివారు నెమలిపేట వరకు జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, రాచూరి వేణు, తదితరులు పాల్గొన్నారు

# సేవలకు ఆదర్శం నర్సులు...

## సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



జగిత్యాల మే12 (వుదయం ప్రతినిధి) గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రోగులను అమ్మలా సోదరిలా ఆదుకుంటూ ఆరోగ్య వారథులుగా నర్సులు సేవలందిస్తున్నారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్రం ప్రధాన ఆసుపత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా సూపరెండేంట్ డాక్టర్ సుమన్ చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ పి కళావతి డిప్యూటీ నర్సింగ్ ఆఫీసర్ ఏ విజయమ్మ చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ లు కే కమల బి అనిత సుభాషిణి లను ఇన్ఫెక్షన్ కంట్రోల్ ప్రోగ్రాం మేల్ నర్సులు దరున్ సింగ్ శివ కుమార్ లను ఉత్తమ సేవా పురస్కారాలను సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ సామాజిక సేవకులు జి రాజా గోపాల్ చారి లు అందజేసి పట్టు శాలువాలతో సన్మానించారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది వేతనాలు కొత్త పీఆర్సీ లో 50 శాతం ఫిట్మెంట్ తో స్థిరీకరణ చేయాలని నర్సింగ్ ఆఫీసర్లకు పదోన్నతులు కల్పించాలని రిస్క్ తదితర భత్యాలు పెంచాలని పీఆర్సీ చైర్మన్ ను కోరామన్నారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ సామాజిక సేవకులు రాజ గోపాల్ చారి సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు డాక్టర్లు నర్సింగ్ అధికారులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి నవీన్ కుమార్

కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి నవీన్ తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించగా సోమవారం కోరుట్ల పట్టణంలో గల వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ తండ్రి తులసి పరంకుశం గత కొద్ది రోజుల క్రితం మరణించగా సోమవారం పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం భారతీయ జనతా పార్టీ 146 ఉపాధ్యక్షులు పసునూరి మహేష్ అనారోగ్య కారణాలవల్ల కాలు తీసివేయడంతో సోమవారం పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ పరామర్శలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# ఎల్లమ్మ గుడికి సిసి రోడ్డు వంటశాల షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి.

## ఎమ్మెల్యే డాక్టర్ యం కుమార్ కు వినతిపత్రం అందజేసిన గౌడ సంఘం నేతలు



జగిత్యాల మే 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన వెల్దుర్తి గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు వెల్దుర్తి గ్రామంలో ఎల్లమ్మ గుడి కి సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎల్లమ్మ గుడిలో వంటశాల షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను అందజేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ సీసీ రోడ్డు వంటశాల కు నిధుల మంజూరుతో పాటు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు నాయకులు మల్లారెడ్డి వెంకటేశ్వరరావు నరేష్ గౌడ్ గంగాధర్ గౌడ్ మహేష్ గౌడ్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం



మే 12 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం సోమవారం ఉదయం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాగుపల్లి గ్రామ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల మధ్య ఉదయం నుండి ఆరాధన, భాలభోగ నివేదన, కంకణ ధారణ కార్యక్రమాల అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు అందజేశారు . అనంతరం పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి కల్యాణం తిలకించి, ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సాయంత్రం నాగుపల్లి గ్రామంలో స్వామి వారిని పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో నాగుపల్లి గ్రామ, దమ్మపేట మండల పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిర ఇండ్లు మంజూరు చేయాలి.

## ఎంపీడీఓ కు వినతి పత్రం సమర్పించిన కథలాపూర్ మండల బిజెపి నేతలు



కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ ని కలిసి మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసా న్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కంటి సత్యనారాయణ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు గాంధారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ నరేండ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి మల్యాల శ్రీకర్ కోరుట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఈశ్వర ఆంజనేయస్వామి ఉత్సవాలు



మరికల్ మండల కేంద్ర పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో సోమవారం ఘనంగా ఈశ్వర ఆంజనేయస్వామి జాతర మహోత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఈ సమావేశానికి పాల్గొన్నారు వారికి విలేకరుల సమావేశం తో మాట్లాడుతూ ఆంజనేయస్వామి ప్రజలకు అందరికీ మంచి ఆశీర్వాదం ఇవ్వాలని ఆయన అన్నారు ఆయన ఆంజనేయ స్వామికి వేదమంత్రాలతో బ్రాహ్మణులు పూజ చేయించారు ప్రతి ఒక్కరికి ఆ భగవంతుడు మంచి ఆదుకోవాలని గ్రామాన్ని చల్లగా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ఎంతో ఉత్సాహంగా మాజీ ఎమ్మెల్యే తో పాటు గ్రామస్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎఫ్ సెట్ 2025 ఫలితాల్లో మాస్టర్ విద్యార్థుల ప్రభంజనం





కోరుట్ల మే 11 (వుదయం ప్రతినిధి) ఆదివారం వెలబడిన అప్ సెట్ 2025 ఫలితాల్లో కోరుట్ల పట్టణ మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు జగిత్యాల జిల్లాలోనే అత్యుత్తమ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరవేశారు ఎఫ్ సెట్ అగ్రికల్చర్ విభాగంలో సాయిస్థ నూరెన్ రాష్ట్రస్థాయిలో 2825 ర్యాంకు సాధించింది ఎప్ సెట్ ఇంజనీరింగ్ విభాగంలో సత్తి సీతారెడ్డి రాష్ట్రస్థాయి 6910 ర్యాంక్ సాధించింది అత్యుత్తమ రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ ఉపన్యాసక బృందం అభినందించి సన్మానించారు

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




న్యూస్ కొండపాక మే 12 (వుదయం ప్రతినిధి) కొండపాక మండలానికి చెందిన ఫోటో గ్రాఫర్స్ సోమవారం రోజు సమావేశం ఏర్పాటు చేసుకుని మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా మర్పడగ గ్రామానికి చెందిన లగిశెట్టి నరేష్, ఉపాధ్యక్షులుగా ఎన్ రాజు,ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ విష్ణు, కోశాధికారిగా లక్ష్మణ్, సలహాదారులుగా సంజీవ్, సురేందర్, కార్యవర్గ సభ్యులుగా సురేష్, పరమేశ్వర్, బాలరాజు, కరుణాకర్, మోహన్, భాను ప్రసాద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు, మా పై నమ్మకం ఉంచి మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 2 రోజుల జైలు శిక్ష...

జగిత్యాల మే 12 (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ కొండారెడ్డి పాలెం కు చెందిన మాచానూరు కొండయ్య (22) అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతుండగా జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సంబంధిత వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కరుణాకర్ కొండయ్య కు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు

# ఆనంద్ షాపింగ్ మాల్ అధినేతలను మర్యాదపూర్వకంగా కలిసిన సురభి నవీన్



కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ షాపింగ్ మాల్ అధినేత చింతకింది హరికుమార్ చింతకింది ఆనంద్ లను సోమవారం కోరుట్ల పట్టణంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా అఖిల భారత విద్యార్థి పరిషత్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిద్దులు అంతిమయాత్రలో పాల్గొన్నపరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 12 (వుదయం ప్రతినిధి):జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన వ్యక్తిగత సహాయకులుగా పీఎ గా పనిచేస్తున్న కోలనుపాక పరమేష్ తండ్రి కొలనుపాక సిద్ధులు రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి సొంత గ్రామమైన వడ్లకొండలో వారి అంతిమ యాత్రలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, భౌతిక క్షాయానికి పూలమాలవేసి నివాళులర్పించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, మండల పార్టీ నాయకులు కొమ్ము రాజు,సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, కోలా సంపత్ ఎండీ యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల ర్యాంకర్ మర్రి రక్షితను ప్రతిభ పురస్కారం

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి



రాయపర్తి మే 12 (వుదయం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో ని పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ప్రతిభ పురస్కార అవార్డు ను సోమవారం కొడకండ్ల మార్కండేయ ఫంక్షన్ హాల్ లో వరంగల్ జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ పాఠశాలల్లో 562/600 అత్యధిక మార్కులు సాధించినటువంటి జడ్పీహెచ్ఎస్ రాయపర్తి పాఠశాల విద్యార్థిని మర్రి రక్షిత కు స్థానిక శాసనసభ్యులురాలు యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని సన్మానించారు. మర్రి రక్షిత జడ్పీహెచ్ఎస్ పాఠశాల రాయపర్తి విద్యార్థికి ప్రతిభ పురస్కార అవార్డు దక్కినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిసిఇబి. సెక్రెటరీ గారే కృష్ణమూర్తి హాజరైనారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అత్యధికంగా మార్పులు సాధించుటకు జీవితంలో ఉన్నత స్థాయిని ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని మంచి మార్కులు సాధించాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బొమ్మర కళ్యాణ్ గౌడ్, పిరాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది శ్రీనివాస



కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఇట్టి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగాపండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్





మెట్ పల్లి మే 12 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని తెలిపారు సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని సర్వాయి పాపన్న పట్టుదలను వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిదని తెలిపారు కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు సబ్బండ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడం తోపాటు స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వినిత్



మెట్ పల్లి మే 12 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ తిరుమల నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కిషోర్ అనే వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణ ఇండియన్ టైగర్స్ యూత్ (ఐటివై) సభ్యులు ఐసిఐసిఐ బ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న నడికూడ వినిత్ ని సంప్రదించగా వినిత్ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది వినిత్ సమయంతో సంబంధం లేకుండా రక్తం ఎప్పుడు అవసరం అయిన ఇయ్యడానికి సిద్ధంగా ఉంటాడు తను రక్తం ఇచ్చి 4 నెలల సమయం అయ్యిందని ఎవరికైనా రక్తం అవసరం అయితే ఫోన్ చెయ్యమని అంటూ ఉంటాడు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన నడికూడ వినిత్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇండియన్ టైగర్స్ యూత్ (ఐటివై) సభ్యులు) ఐసిఐసిఐ బ్యాంక్ సిబ్బంది పేషెంట్ బంధువులు స్నేహితులు అభినందించారు

# అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా పుట్ట మధు ఆరోపణలు



జయశంకర్ భూపాలపల్లి మే 12 (వఃదయం ప్రతినిధి) అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సరస్వతి పుష్కరాల పనులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో పాత్రికేయుల సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాబు, అక్బర్ ఖాన్, గుడాల శ్రీనివాస్,లు మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాలు ఒక కాళేశ్వరంలోనే నిర్వహించడం జరుగుతుందని పుష్కరాలలో వచ్చే భక్తుల సౌకర్యం కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 కోట్ల రూపాయలను మంజూరు చేసి అభివృద్ధి నిర్మాణ పనులను చేపడుతుందని అన్నారు సరస్వతీ పుష్కరాల్లో దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులను ఏర్పాటు చేసే విధంగా దేవాలయ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యవేక్షణలో అభివృద్ధి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించే విధంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆయన సతీమణి దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య అయ్యార్ అహర్నిశలు కృషి చేస్తూ పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు ఇస్తూ సమీక్షిస్తున్నారని తెలిపారు అలాంటి మంత్రి శ్రీధర్ బాబు దంపతులపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు అష్ట తీర్థాలలో జ్ఞాన తీర్థం అంటే సరస్వతి తీర్థం కాళేశ్వరం లోనే ఉందని కాళేశ్వరంలో మూడు నదులు ప్రవహించే వద్ద పుష్కర ఘాట్ ఏర్పాటుచేసి సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు అదే ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించి సరస్వతి మాతను దర్శించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని వీఐపీలు సామాన్యులు పుష్కర ఘాట్ వద్దనే దర్శనాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు ఇలా మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తుంటే పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన 25 కోట్ల రూపాయల నిధులతో ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్ గా అధికారంలో ఉన్న పుట్ట మధు బాధ్యత తీసుకొని 25 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గోదావరి పుష్కరాలకు ఎన్ని కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసారో పుట్ట మధుకర్ సమాధానం ఇవ్వాలని ప్రశ్నించారు టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కట్టించిన కాళేశ్వర మూడు ప్రాజెక్టు చెడిపోయాయని మానేరు నదిపై నిర్మించిన 13 చెక్ డ్యామ్ లకు సంబంధించి పుట్ట మధు పర్సంటేజ్ తీసుకోవడంతో 13 చెక్ డ్యాములు కూలిపోయాయని ఖమ్మం పల్లిలో కట్టించిన బ్రిడ్జి గాలి దువారాలకు కొట్టుకుపోయిందని గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి నిర్మాణ పనులు చేపట్టి నాణ్యత పరిమాణాల విషయంలో పుట్ట మధుకు మాట్లాడే హక్కు లేదని అన్నారు కాంట్రాక్టర్ల వద్ద పర్సంటేజ్ లు తీసుకోవడం కోసమే సరస్వతీ పుష్కరాల నిర్మాణ పనులపై పుట్ట మధు అసత్యపు ఆరోపణలు చేయడం జరుగుతుందని ఇలాంటి అసత్యపై ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, వెంకటస్వామి, అశ్రర్, మహిళా నాయకురాలు రాణి బాయ్,లు పాల్గొన్నారు.

# నిరీక్షించి వెళ్ళిపోయిన కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు



కాసిపేట మే 12 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలో సోమవారం మండల కేంద్రంలోని ముత్యం పల్లి రైతు వేదికలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నాలుగు గంటలకు ఉంటుందని లబ్ధిదారులకు అధికారులు సమాచారం అందించడంతో లబ్ధిదారులు దూర ప్రాంతాల నుంచి వచ్చి నిరీక్షించి వెళ్ళిపోయారు దూర ప్రాంతాల నుండి ఆటోలు కిరాయికి తీసుకువచ్చిన గిరిజన లబ్ధిదారుల కు నిరీక్షణ మిగిలింది తాము ఆటోలు ఎంగేజ్ తెచ్చామని నేటి కిరాయి డబ్బులు అనవసరంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు 25 రోజుల క్రితం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన కల్యాణ లక్ష్మి లబ్ధిదారుల చెక్కులు ఎమ్మెల్యే వీలు కోసం ఇన్ని రోజులు చూడగా సోమవారం లబ్ధిదారులకు చెక్కులు అందించుటకు కార్యక్రమం నిశ్చయించి లబ్ధిదారులకు చెక్కులు అందించుటకు ముహూర్తం ఖరారు అయినప్పటికీ ఎమ్మెల్యే రాకపోవడంతో లబ్ధిదారులకు నిరీక్షణే మిగిలింది

# సాదా సీదాగా రోడ్డు వెంట బండి వద్ద టిఫిన్ చేసిన

**ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే**



మే 12 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట హంగు ఆర్భాటానికి దూరంగా ఉంటూ. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమయ్యే ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం ఉదయం రోడ్డు వెంట టిఫిన్ బండి వద్ద దోస తిన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు.స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి వెళుతూ..పోలీస్ స్టేషన్ రింగ్ సెంటర్ లో ఆగారు. రోడ్డు వెంట ఉన్న టిఫిన్ బండి వద్దకు ఓ సామాన్యుడి మాదిరి గా వెళ్లి హాఫ్ దోస, సింగల్ ఇడ్లీ తినగా.. సార్ భలే సింపుల్ అంటూ స్థానికులు ఒకి%శీ%త ఆశ్చర్యంగా చూశారు. అక్కడున్న.. స్థానిక ఆదివాసీ యువతను ఆప్యాయంగా పలకరించగా..వారంతా ఎంపీ తో సెల్ఫీలు తీసుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా గ్రీవెన్స్ డే

**బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల మే 12 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా తేదీ 12 5 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిశీలించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# పీజీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం



M.Com (CA) III- SEM (NASIMA BANU) | M.Com (CA) III- SEM (CHINTHAKINDI CHANDANA) | M.Sc Maths III- SEM (THODETI RACHANA) | M.Sc Maths III- SEM (MANDAPELLY UMARANI)



MSC Maths I -SEM (HAJRA FIRDOUS) | MSC Maths I- SEM (VEMULA RACHANA) | M.Com (CA) I SEM (MALEPU MOUNIKA) | M.Com (CA) I SEM (BANDI KAVYASRI)

కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) శాతవాహన యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన పీజీ మొదటి మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు నసీమా భాను ఎం కామ్ సిఏ మూడవ సెమిస్టర్ లో 7.74 జీపీఏ చింతకింది చందన 7.73 జిపిఏ తోడేటి రచన ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మూడవ సెమిస్టర్ లో 7.05 జీపీఏ మండపల్లి ఉమారాణి 7.03 జీపీఏ హజ్రా ఫిర్దౌస్ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మొదటి సెమిస్టర్ లో 7.82 జిపిఏ వేముల రచన 7.62 జిపిఏ ఎం కామ్ కంప్యూటర్స్ మొదటి సెమిస్టర్ లో మాలెపు మౌనిక 6.74 జిపిఏ.బండి కావ్యశ్రీ 6.72 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అగ్రస్థానంలో నిలిచారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించారు

# ఈటెల రాజేందర్ నోరు అదుపులో పెట్టుకో..

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి.. కాంగ్రెస్ నాయకులు కత్తెరసాల వెంకటేశ్వర్లు**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పై మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన, డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తెరసాల వెంకటేశ్వర్లు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో సొంత నియోజకవర్గం హుజురాబాద్, లో ప్రజలు తిరస్కరించాలని చెప్పారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ని విమర్శించే స్థాయి నీది కాదని తెలిపారు.. ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర్నుంచి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన, నాయకులు రేవంత్ రెడ్డి అని.. రేవంత్ రెడ్డి పైన వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోవాలని సరైన సమయంలో తగిన గుణపాఠం తెలుపుతారని హెచ్చరించారు వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఈటల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రెవెన్యూ సదస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారద





వర్షన్నపేట వే 12( వుదయం ప్రతినిధి):మండలం దమ్మన్నపేట, రామవరం గ్రామాలలోనిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు.కలెక్టర్ వివిధ భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్ పరిశీలించారు.రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలోఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయ్ సాగర్, పర్యవేక్షకులు రమేష్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మహారథోత్సవం



నారాయణపేట టౌన్ మే12(వుదయం ప్రతినిధి) నారాయణపేట షోడశబాహు లక్ష్మీనరసింహ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో సోమవారం మహా రథోత్సవ వేడుకలు హరిదాసుల సంకీర్తనల మధ్య వైభవ వేదంగా జరిగాయి. అంతకుముందు జోషి రఘు ప్రేమాచారి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వేడుకలను కమనీయంగా నిర్వహించారు.వేద మంత్రోచ్చారణ మధ్య శాస్త్రబద్ధంగా కళ్యాణం కొనసాగింది. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల తో పాటు విశేషంగా పంచామృత అభిషేకం , పుష్పార్చన అలంకరణ వసంత పూజ తదితర ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహచారి విద్వాన్ అనిల్ దేశాయి, శ్రీ రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు, శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను నిర్వహించాలి

**-డిఈఓ రమేష్ కుమార్**
**-నేటి నుంచి టీచర్ల కువృత్యంతర శిక్షణా తరగతులు**



నాగర్ కర్నూల్ మే 12 (వుదయం ప్రతినిధి) మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందని శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులు, తమ పనితీరును మెరుగుపరుచుకోవడం ద్వారా, విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించగలరని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీవరకు, రెండో విడత శిక్షణ 19 నుంచి 23 వరకు, మూడో విడత ఈ నెల వారి27 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. శిక్షణ తరగతుల ఇన్చార్జిలు, జిల్లా రీసోర్స్ పర్సన్ల సంసిద్ధత సమావేశాన్ని సోమవారం డిఇఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ మంగళవారం నుండి ప్రారంభం కానున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి శిక్షణా తరగతులను విజయవంతంగా కొనసాగించాలని నిర్వాహకులను డిఇఓ రమేష్ కుమార్ ఆదేశించారు. ఉపాధ్యాయులు రోజూ ఉదయం 9.30 గంటలకు శిక్షణ తరగతులకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరు కావాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కాంటెంట్ ఎనిచ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, లైఫ్ స్కిల్లింగ్ అవుట్కమ్స్ తదితర విషయాలపై సమగ్ర శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. బిజినపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు, తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు, తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం, ప్రత్యేక అవసరాల విద్యా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎమ్మార్పీలకు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు డిఇఓ తెలిపారు. శిక్షణ కార్యక్రమాలకు డిఇఓ డైరెక్టర్గా, కోర్సు కోఆర్డినేటర్లుగా మండల విద్యాధికారులు, క్వాలిటీ కోఆర్డినేటర్గా సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని శిక్షణ తరగతులు మరింత ప్రతిభను ప్రదర్శించేలా సాగించేలా రివర్స్ పర్సన్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను నేరుగా పాఠశాలల్లో అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని స్తున్న 3513 మంది వివిధ స్థాయిల ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడంకోసం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని, ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించే విధంగా ఉపాధ్యాయులందరూ సంసిద్ధులు కావాలన్నారు. విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న ప్రతిభ, సామర్థ్యాలను వెలికితీయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులతో పరస్పరం చర్చించుకుని నేర్చుకునే పద్ధతిని అలవరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి సాంకేతికను అందించుకుని విద్యాప్రమాణాలను పటిష్టపరుచుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారి కురుమయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, సీఎం బరపటి వెంకటయ్య,జిసిడిఓ శోభారాణి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఏయస్ఓ మురళీధర్ రెడ్డి, కల్వకుర్తి, తాడూర్, తెలకపల్లి యంఈఓలు శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ తరగతులు అందించే ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ గోదాముల ప్రారంభం...

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**
**-డిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్ రావు**



కోరుట్ల మే 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సర్వరాజు పల్లి మాదాపూర్ పైడిమడుగు జోగినిపల్లి గ్రామాల్లో సోమవారం ఫాక్స్ గోదాములను డిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆయా గ్రామాల ప్యాక్స్ చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారద



వర్షన్నపేట మే 12( వుదయం ప్రతినిధి):మండలం దమ్మన్నపేట, రామవరం గ్రామాలలోనిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు.కలెక్టర్ వివిధ భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్ పరిశీలించారు.రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలోఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయ్ సాగర్, పర్యవేక్షకులు రమేష్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్లపల్లి ఆనంద్

**-చర్లపల్లి ఆనంద్ సన్మానించిన సుజిత్ రావు**



మెట్ పల్లి మే 12 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మెట్పల్లి అసిస్టెంట్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన చర్లపల్లి ఆనంద్ గౌడ్ ని సోమవారం టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు ను మర్యాదపూర్వకంగా కలవగా ఆయనను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు సీనియర్ న్యాయవాదులు ఉజ్జల శ్రీనివాస్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల ప్రధాన కార్యదర్శి అందే మారుతి కన్నడ గంగాధర్ బైండ్ల శ్రీకాంత్ పరుశరామ్ మొగిలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్



## ఎస్‌బీఐకి రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా..?



రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. నిబంధనలను పాటించనందుకు బ్యాంకులు మరియు NBFC లపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు జరిమానాలు విధిస్తూనే ఉంది. కొన్ని రోజుల క్రితం ఆర్‌బిఐ ఇండియన్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. ఈ విషయానికి సంబంధించిన వార్తలు ఏమిటంటే ఈసారి నిబంధనలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై జరిమానా విధించింది. కొన్ని లోపాల కారణంగా బ్యాంకులపై ఈ చర్య తీసుకుంది. ఈసారి SBI పై RBI రూ.1,72,80,000 జరిమానా విధించింది. దీనికి ముందే SBI కి సెంట్రల్ బ్యాంక్ జరిమానా విధించింది. ఈసారి కూడా కొన్ని నియమాలను పాటించనందుకు SBI కి ఈ జరిమానా విధించింది ఆర్బీఐ. వీటిలో 'రుణాలు, అడ్వాన్సులు–చట్టబద్ధమైన, ఇతర పరిమితులు', 'కస్టమర్ రక్షణ–అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేయడం' 'బ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలను తెరవడం వంటివి ఉన్నాయి. బ్యాంకు కస్టమర్లతో చేసుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటును ప్రశ్నించనందుకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీనితో పాటు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌పై ఆర్‌బిఐ రూ. 1 కోటి జరిమానా కూడా విధించింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 నిబంధనలను పాటించనందుకు ఈ జరిమానా విధించింది. నిబంధనలను పాటించనందున కూడా ఈ చర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది.రెండు సందర్భాల్లోనూ బ్యాంకుల లోపాల ఆధారంగా జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ కూడా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరింది. ఈ చర్య బ్యాంకులు నియమాలను పాటించడానికి, అప్రమత్తంగా ఉండటానికి ప్రోత్సహిస్తుంది. ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు ఇటువంటి జరిమానా చర్యలు తీసుకుంటుంది. ఈ రకమైన చర్య బ్యాంకు కస్టమర్లపై ఎటువంటి ప్రభావం చూపదు. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు మునుపటిలాగానే కొనసాగుతాయి.



## సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?

ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. సెకండ్ హ్యాండ్ కారు కొనడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చాలా పొదుపుగా, సౌకర్యవంతంగా ఉంటుంది. అయితే, ఉపయోగించిన కారును కొనుగోలు చేసేటప్పుడు ప్రజల మనస్సులలో అనేక భయాలు ఉంటాయి. ఉదాహరణకు భారీ మొత్తాన్ని చెల్లించాల్సి రావడం లేదా చట్టపరమైన చర్యల భయం వంటివి. సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఆ 5 విషయాల గురించి తెలుసుకుందాం. మీరు సెకండ్ హ్యాండ్ కారు కొన్నప్పుడల్లా తొందరపడి ఏ కాగితాన్ని విస్మరించకండి. కారు గుర్తించి అన్ని వివరాలు తెలుసుకోండి. కారు ఎప్పుడూ ఎటువంటి చట్టపరమైన సమస్యలలో చిక్కుకోలేదని నిర్ధారించుకోండి. బీమాను మీ పేరుకు బదిలీ చేయించుకోండి. కారుకు ఎటువంటి చెల్లింపులు లేవని నిర్ధారించుకోండి. చాలా సార్లు టెస్ట్ డ్రైవ్ సమయంలో కారు మంచి స్థితిలో ఉన్నప్పటికీ తరువాత సరిగ్గా నడపలేరు. అటువంటి పరిస్థితిలో కారు నిపుణుడిని సంప్రదించి ఇంజిన్, బ్రేక్‌లు, పెట్రోల్ ట్యాంక్, టైర్లను తనిఖీ చేయండి. ప్రజలు తమ కారును అమ్మడానికి తరచుగా ఓడోమీటర్‌ను ట్యాంపర్ చేస్తారు. కొంత సమయం తర్వాత కారు మంచి మైలేజీని ఇవ్వడం లేదని మీరు గ్రహిస్తారు. విక్రేతలు తరచుగా ఇలాంఇవి దాచి పెడతారు. అందుకే సర్వీస్ సెంటర్‌లో మైలేజీని తనిఖీ చేసుకోండి. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఆన్‌లైన్ మార్కెట్‌లో కూడా మంచి డీల్స్ కోసం చూడండి. తరచుగా ఉత్సాహంలో ప్రజలు ఎక్కువ డబ్బు చెల్లించి తరువాత పశ్చాత్తాపపడతారు. అందుకే ఆన్‌లైన్ మార్కెట్‌ను కూడా తనిఖీ చేయాలి. ఆన్‌లైన్ విధానం కారణంగా కార్ల కొనుగోలు, అమ్మకం రెండూ చాలా సులభతరం అయ్యాయి. అయితే ఇది మోసాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారు. నమ్మదగిన ప్రదేశం నుండి మాత్రమే కారు కొనండి.

## టెక్ వ్యూ గరిష్ఠ స్థాయిల్లో మరో పరీక్ష




నిఫ్టీ గత వారం 24,500 వద్ద విఫలం కావడమే కాకుండా 500 పాయింట్ల మేరకు ఇంట్రా వీక్ కరెక్షన్‌తో 24,000 సమీపంలో ముగిసింది. వారం కనిష్ఠ స్థాయిల్లో ముగిసినా కీలక మద్దతు స్థాయి 24,000 కన్నా పైన క్లోజ్ కావడం కొంత ఊరట. నెలవారీ చార్టుల్లో కూడా ఏప్రిల్‌లో ఎగువకు బలమైన రివర్సల్ బార్ ఏర్పడింది. స్వల్పకాలిక పాజిటివ్ ట్రెండ్ ఉండవచ్చుననేందుకు ఇది నిదర్శనం. ప్రస్తుత ధోరణులను బట్టి చూసినట్టయితే ఈ వారంలో ఎగువకు గ్యాప్‌తో ప్రారంభమయ్యే ఆస్కారం ఉంది. అందువల్ల ప్రధాన గరిష్ఠ స్థాయి 24,500 వద్ద మరోసారి పరీక్ష ఎదుర్కొనవచ్చు. ట్రెండ్‌లో సానుకూలత కోసం నిఫ్టీ మైనర్ నిరోధం 24,300 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 24,500. గత కొద్ది రోజుల్లో ఏర్పడిన ప్రధాన గరిష్ఠ స్థాయి కావడం వల్ల ఇక్కడ కన్సాలిడేట్ కావచ్చు. ఆ పైన మాత్రమే స్వల్పకాలిక పాజిటివ్ సంకేతం వెలువడుతుంది. 24,500 వద్ద విఫలమైతే మరింత బలహీనత ఉండవచ్చున్న హెచ్చరికతో కూడిన సంకేతం వెలువడుతుంది. ప్రధాన మద్దతు స్థాయిలు 24,250, 24,000. ఇక్కడ కూడా విఫలమైతే బలహీనత ఏర్పడక తప్పదు. అయితే ఈ మద్దతు స్థాయి కొంత దూరంగా ఉన్నందు వల్ల తక్షణ ముప్పు ఉండదు. ఈ సూచీ కీలక స్థాయి 54,000 వద్ద విఫలం కావడం గరిష్ఠ స్థాయిల్లో మరింత కన్సాలిడేషన్ అవసరం అనేందుకు సంకేతం. ఇప్పుడు తదుపరి నిరోధం 54,400 వద్ద పరీక్ష ఎదుర్కొనవచ్చు. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడనిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 55,000. ప్రస్తుత స్థాయి 54,000 వద్ద విఫలమైతే బలహీనతగా భావించి అప్రమత్తం కావాలి. మార్కెట్ ప్రస్తుతం 20, 200 డిఎంఏల వద్ద పరీక్ష ఎదుర్కొంటోంది. సానుకూలత కోసం ఈ సూచీల వద్ద నిలదొక్కుకోవాలి. అలాగే 24,500 వద్ద "అడ్డంగా ఏర్పడిన రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్" కన్నా పైన నిలదొక్కుకున్నప్పుడే మరింత సానుకూల ధోరణి ఏర్పడుతుంది.

## యెస్ బ్యాంక్‌లో జపాన్ కంపెనీకి 20 శాతం

YES BANK

ప్రయివేటు రంగంలోని యెస్ బ్యాంక్‌లో 20 శాతం వాటాను స్వాధీనం చేసుకోవడానికి జపాన్‌కు చెందిన మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్‌ఎంబిసి) ముందుకు వచ్చింది. యెస్ బ్యాంక్‌లోని తమ ఈ వాటాను ఎస్‌ఎంబిసికి విక్రయిస్తున్నామని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)తో పాటు మరో 7 బ్యాంకులు తెలిపాయి. ఈ విక్రయం అనంతరం యెస్ బ్యాంక్‌లో ఎస్‌ఎంబిసి అతిపెద్ద వాటాదారుగా నిలువనుంది. ఈ ఒప్పంద విలువ రూ.13,483 కోట్లుగా ఉంది. దేశీయ బ్యాంకింగ్ రంగంలో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద విదేశీ పెట్టుబడి లావాదేవీ కావడం విశేషం. ఇందులో ఎస్‌బిఐకి చెందిన 13.19 శాతం వాటాను రూ.8,889 కోట్లకు విక్రయిస్తోంది. మిగిలిన 6.81 శాతం వాటాను యాక్సిస్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లు రూ.4,594 కోట్లకు అమ్మనున్నాయి. ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న యెస్ బ్యాంక్‌ను ఆదుకోవడానికి 2020 మార్చిలో ఎస్‌బిఐ సహా 8 బ్యాంక్‌లు వాటాలను కొనుగోలు చేశాయి. ఇందులో ఏకంగా ఎస్‌బిఐ రూ.6,050 కోట్లతో 49 శాతం వాటాను స్వాధీనం చేసుకుంది. యెస్ బ్యాంక్‌లో 13.19 శాతం వాటాకు సమానమైన 413.44 కోట్ల షేర్లను రూ.8,888.97 కోట్లకు విక్రయించేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆఫ్ ద సెంట్రల్ బోర్డు ఆమోదం తెలిపిందని ఎస్‌బిఐ వెల్లడించింది. ఈ లావాదేవీ అనంతరం ఎస్‌బిఐ వాటా 10.81 శాతానికి తగ్గనుంది.

## బిల్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్‌గేట్స్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు.

2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం.. బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం రూ.9 లక్షల కోట్లు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.

## వాట్సాప్‌లోనూ ఎల్ఐసి ప్రీమియం చెల్లింపులు






దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించింది. తాజాగా ప్రీమియం చెల్లింపులు మరింత సులభతరం చేయడానికి వీలుగా వాట్సాప్ బోట్ సేవలను ఆవిష్కరించింది. దీంతో పాలసీదారులు మరింత సౌకర్యంగా చెల్లింపులు జరిపేందుకు వీలుంటుందని ఎల్ఐసి పేర్కొంది. పోర్టల్‌లో రిజిస్టర్ కస్టమర్ నుంచి వాట్సప్ ద్వారా సమాచారం ఇస్తే ఆ పాలసీదారుడికి సంబంధించి మొత్తం వివరాలు వెంటనే రానున్నాయని ఎల్ఐసి సిఇఒ, ఎండి సిద్ధార్థ మోహంతి తెలిపారు. ఇలా వచ్చిన వివరాల ఆధారంగా యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డు ద్వారా ప్రీమియం చెల్లింపులు జరుపుకోవచ్చునన్నారు. దీంతో తమ బీమా ప్రీమియం చెల్లింపులు జరిపేందుకు మరో ప్రత్యామ్నాయం లభించినట్లయ్యిందని పేర్కొన్నారు.



# జాతీయం – అంతర్జాతీయం



## పిఓకె అప్పగించాల్సిందే

న్యూఢిల్లీ: కశ్మీర్ విషయంలో తమకు స్ప ష్టమైన వైఖరి ఉందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకె) తిరిగి రావడమనే ఒకే ఒక అంశం మిగిలి ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు మీడియాకు సమాచా రం ఇచ్చాయి. ఈనెల 7న పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన తర్వాత పాక్ డిజిఎంఓకు సమాచచారం ఇచ్చామ ని, చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెప్పామని వెల్లడించాయి. అయితే పాక్‌నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని తెలిపాయి. ఇరు దేశాల మధ్య కాల్పులుతీవ్రస్థాయికి చేరుకున్న తర్వాత ఈ నెల10న పాకిస్థాన్‌నుంచి చర్చలకు ప్రతిపాదన వ చ్చినట్లు పేర్కొన్నాయి. ఆపరేషన్ సింధూ ర్ ప్రారంభమైన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భద్రతా దళాలకు పాక్ బులెట్లకు శతఘ్ని గోళాలతో సమాధానం. ఇవ్వాల ని(వహాసే గోలీ చలేగి, తో యహాసే గోలా చలేగా) అని చెప్పారని కూడా ఆ వర్గాలు తెలిపాయి. భారత్ జరిపిన దాడుల్లో ర హిమ్యార్ ఖాన్ వైమానిక స్థావరం రన్‌వే పూర్తిగా నేలమట్టమయినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తిగా ముగియలేదని కూడా స్పష్టం చేశాయి.



'బహావాల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేశాం.పాకిస్థాన్‌ను భారీగా, బలంగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశాం.అటువైపునుంచి బుల్లెట్లతో దాడి చేస్తే.. మనం బాంబులతో సమాధానం చెప్పాం.బహావల్‌పూర్‌తో పాటు మురుద్కే, ముజఫరాబాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశాం. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్నివర్షం కురిపించాం. మొత్తం 8 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాం' అని ప్రభుత్వ వర్గాలు మీడియాకు వెల్లడించాయి.

## భారత్–పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన పోప్ లియో



భారత్–పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను పోస్ లియో ఆదివారం స్వాగతించారు. పోప్‌గా ఇటీవలే ఎన్నికైన లియో తన మొదటి ఆదివారం మధ్యాహ్నం ఆశీర్వాదం ఇచ్చారు. సెయింట్ పీటర్స్ బసిలికా లాగ్గియా నుంచి పోప్ లియో మాట్లాడుతూ ఈ కాల్పుల విరమణను స్వాగతించారు. అలాగే, 'రాబోయే చర్చల ద్వారా, త్వరలో శాశ్వత ఒప్పందం కుదుర్చుకోవాలని నేను ఆశిస్తున్నాను' అని తెలిపారు. అలాగే ఉక్రెయిన్‌లో న్యాయమైన, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి పిలుపునిచ్చారు. గాజాలో తక్షణ కాల్పుల విరమణకూ పోప్ లియో పిలుపునిచ్చారు. గాజా, ఇజ్రాయిల్‌ల్లో ఉన్న బందీలను విడుదల చేసిన మానవతా సహాయం అందించాలని కోరారు. 'ఇంకెప్పుడూ యుద్ధం వద్దు' అని పోప్ స్పష్టం చేశారు. 80 ఏళ్ల క్రితం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, నేడు కూడా ప్రపంచాన్ని నాశనం చేస్తున్న సంఘర్షణలను పోప్ ఖండించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సంఘర్షణలను 'ముక్కలుగా మూడో ప్రపంచ యుద్ధం' అని పోప్ అభివర్ణించారు. అలాగే ఆదివారం మదర్స్ డే సందర్భంగా తల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆదివారం వాటికన్ సిటీ ప్రత్యేక కోలహాలంతో నిండిపోయింది. మార్చింగ్ బ్యాండ్లతో నిండిన జనసమూహం..అభినందనలు, సంగీతంతో వీధుల్లో సందడి చేసింది. చాలా మంది యాత్రీకులు తమ స్వదేశాల జెండాలను పట్టుకున్నారు. వివిధ ప్రత్యేక బృందాలకు పోప్ లియో శుభాకాంక్షలు తెలిపారు.



## ఇందిరా గాంధీ తప్పిదంతోనే ఈశాన్య అశాంతి

గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన చారిత్రక తప్పిదాల దుష్ఫలితాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ విమర్శించారు. పాకిస్థాన్‌ను 1971 యుద్ధంలో చిత్తుగా ఓడించడం చారిత్రాత్మక పరిణామం అయింది. ఈ దశలో బంగ్లాదేశ్ ఏర్పడింది. అప్పట్లో భారత్‌కు అనేక సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ పరిస్థితిని దుర్వినియోగపర్చారని, సరైన విధంగా నిర్వహించలేకపోయారని విమర్శించారు. దీనితో ఇప్పుడు మనం ప్రత్యేకించి ఈశాన్య భారతంలో గడ్డు పరిస్థితిని ఇప్పటికీ అనుభవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో బంగ్లాదేశ్ ఏర్పాటు దశలో 'భారత్‌కు పాక్ బెడద శాశ్వత స్థాయిలో లేకుండా చేసేందుకు అనువైన పరిస్థితి ఏర్పడింది. అయితే రాజకీయ నాయకత్వ లోపం , ప్రత్యేకించి ఇందిరా గాంధీ పాత్రతో మనం దెబ్బతిన్నామని ఆరోపించారు. ఇప్పుడు భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ , అమెరికా అధ్యక్షుడి మధ్యవర్తిత్వానికి కట్టుబడి పనిచేయడం మోడీ రాజకీయ వైఫల్యం అని కాంగ్రెస్ పూర్తి స్థాయిలో విమర్శలకు దిగుతున్న దశలో అసోం సిఎం నుంచి ఈ ఎదురుదాడి వెలువడింది. అప్పట్లో భారతీయ సైన్యం వీరోచిత పోరు త్యాగాలు , బలిదానం తరువాత బంగ్లాదేశ్ ఏర్పాటు జరిగింది. అయితే ఇప్పుడు బంగ్లాదేశ్ ఏర్పాటు పరిణామం భారత్‌కు ఎటువంటి బెడద , ముప్పునకు దారితీసిందనేది అందరికీ తెలిసిందే అని సిఎం వ్యాఖ్యానించారు.

## సజావుగా ఢిల్లీ విమాన సర్వీసులు

న్యూఢిల్లీ: భారత్ – పాకిస్తాన్‌ల మధ్య వివాదం దృష్ట్యా మూసివేసిన ఢిల్లీ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రస్తుతం సజావుగా జరుగుతున్నాయని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్(డిఐఎఎల్) సోమవారం ఎక్స్ లో పోస్టు చేసింది. అయితే కొన్ని విమాన షెడ్యూల్‌లు, భద్రతా తనిఖీ కేంద్రాల వలన ప్రాసెసింగ్ సమయం ప్రభావితం కావచ్చని తెలిపింది. భద్రతా తనిఖీల కోసం అదనపు సమయం కేటాయించాలని, సజావుగా సాగేందుకు విమానయాన సంస్థ మరియు భద్రతా సిబ్బందితో సహకరించాలని డిఐఎఎల్ ప్రయాణీకులకు సూచించింది. ఢిల్లీ విమానాశ్రయానికి రాకపోకలు చేసే 100 విమానాలు ఆదివారం రద్దు చేశారు. భారతదేశం  పాకిస్తాన్ మధ్య వివాదం దృష్ట్యా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో కనీసం 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసిన సంగతి తెలిసిందే.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గజగజ

న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని అంతం చేయడమే 'ఆపరేషన్ సిందూర్'లక్ష్మని భారత సైన్యం స్పష్టం చేసింది. తాము చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో పాక్‌లోని ఉగ్రవాదుల శిబిరాలు ఖాళీ అవుతున్నాయనిపేర్కొంది. పహల్గాంలో 26మంది అమాయకులను ముష్కరులు పొట్టన పెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాలకు చెందిన అధికారులు ఆదివారం మీడియా సమావేశంలో కీలక విషయాలను వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్( పిఒకె)లో 5,పాక్‌లో 4 ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసినట్లు వారు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా సమాధానమివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరయిన సమాధానమివ్వాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్షం. సరిహద్దుకు అవతల ఉన్న ఉగ్రశిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్ర శిబిరాలపై దాడి చేశాం.ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడులతో పాకిస్థాన్ గజగజలాడిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్షంగా దాడులకు దిగింది. అనంతరం దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకుంది. భారత్ చేపట్టిన'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రవాదుల శిబిరాలపై జరిపినదాడుల్లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసి 814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు పలువురు హతమయ్యారు.

వారిలో యూసఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు' అని ఆర్మీ డిజిఎంఓ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

## ఇస్తాంబుల్ వేదికగా చర్చలకు సిద్ధం

మాస్కో/కీవ్ : అమెరికా అండదండలతో రష్యాతో కయ్యానికి కాలు దువ్విన ఉక్రెయిన్ ఎట్టకేలకు దిగొచ్చింది. రష్యా సైనిక ఆపరేషన్, ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో ఇరు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఇరు దేశాధినేతలు సయోధ్యకు సన్నద్ధమవుతున్నారు. చర్చలకు సిద్ధమని ప్రకటించారు. ఉక్రెయిన్‌ను కట్టడి చేసేందుకు మూడేళ్లుగా తాము సాగిస్తున్న సైనిక పోరాటానికి ముగింపు పలకడానికి కీవ్‌తో ప్రత్యక్ష చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షులు పుతిన్ ప్రకటించారు. ఇప్పటికే తాము మానవతా దృక్పథంతో ఉక్రెయిన్‌కు చెందిన ఇంధన వనరులపై దాడులను ఆపేశామని, ఈస్టర్ కాల్పుల విరమణ, 'విక్టరీ డే' కాల్పుల విరమణ వంటివి ప్రకటించామని పుతిన్ తెలిపారు. అయినప్పటికీ ఆ సమయాల్లో ఉక్రెయిన్ ఈ





ఒప్పందాలను ఉల్లంఘించి.. 524 వైమానిక డ్రోన్‌లు, 45 సముద్ర డ్రోన్‌లు, అనేక పాశ్చాత్య క్షిపణులతో రష్యాపై దాడి చేసిందని చెప్పారు. తమ సైన్యం కీవ్ దాడులను తిప్పి కొట్టిందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటే ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఆలోచనలను విరమించుకోవాలని, తాము ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వారి బలగాలను ఉపసంహరించుకోవాలని పుతిన్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో ఇరు దేశాలు సంధి కోసం ముసాయిదా ఒప్పందాన్ని చేసుకున్నాయి. నాటి ఒప్పందం గురించి పుతిన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. అప్పట్లో సంధి చర్చలు విరమించుకుంది తాము కాదని..ఉక్రెయిన్ వాటి నుంచి వైదొలిగిందన్నారు. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు చేసినందుకుగాను అమెరికా, భారత్ చైనా, బ్రెజిల్, ఇతర మధ్యప్రాచ్య, ఆఫ్రికన్ దేశాలకు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు. కాగా ప్రత్యక్ష చర్చలు ఇరు దేశాల్లో శాశ్వత శాంతి నెలకొల్పేలా ఉండాలన్నారు. ఈ నెల 15న ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల చర్చలకు పుతిన్ ప్రతిపాదించారు.

## కాశ్మీర్ సమస్య పరిష్కరిస్తా.. వాణిజ్యం పెంచుకుంటా..

వాషింగ్టన్ : భారత్– పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ ఇదివరకే గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయంగా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని పలువురు విమర్శకులు హెచ్చరించారు. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్–పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది.



## రావల్‌పిండి పిండి  మంత్రి రాజ్‌నాథ్ వ్యాఖ్యలు

లక్నో : మన వీర భారతీయ సైన్యం పరాక్రమం ఎనలేనిది, తిరుగులేనిది. ఈ సైనిక పరాక్రమం పాకిస్థాన్ సైనిక ప్రధాన స్థావరం ఉన్న రావల్పిండి వరకూ దూసుకువెళ్లి , పరాక్రమించి గర్జించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అరివీర భయంకర బ్రహ్మోస్ ఖండాంతర క్షిపణి ఉత్పత్తి కేంద్రం వర్చువల్ ప్రారంభోత్సవ సభలో రక్షణ మంత్రి మాట్లాడారు. ఉగ్రవాద అణచివేతకు ఇటీవల మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యనే కాకుండా, ఉగ్రవాదంపై మన పోరులో ఇమిడి ఉన్న రాజకీయ , సామాజిక వ్యూహాత్మకతకు ప్రతీక అయిందన్నారు. మన విశ్వాసాలకు మన తరాల ఆచరణ క్రమానికి అనుగుణంగానే దాడికి దాడి అనే రీతిన ఈ సైనిక



చర్యను చేపట్టారు. ఇది కేవలం పాకిస్థాన్ సరిహద్దుల్లోని వారి సైనిక కేంద్రాలపై దాడికి దిగడమే కాకుండా మనం మరింత సుదూరం వెళ్లి రావల్పిండిలోని పాకిస్థాన్ సైనిక ప్రధాన కేంద్రాలకు కూడా మనం మన శక్తిని ఆయుధ పాటవాన్ని రుచి చూ పామని రక్షణ మం త్రి తెలిపారు. ఈ ఆపరేషన్ కేవలం ఉగ్రవాదుల ఏరివేత కు సంకల్పించింది . ఈ క్రమం లో మనం నిర్ణీత లక్షాలను ఎం చుకుని ముందుకు సాగాం, పాక్ పౌరులకు ఎటువంటి ము ప్పు తలెత్తకుండా కేవలం ఉగ్ర శిబిరాల ధ్వంసంతో ఆపరేషన్ జరిగిందని తెలిపారు. ఎక్కడైతే ఉగ్ర శిబిరాలు నెలకొని ఉన్నాయో , గుర్తించి వాటిని నేలమట్టం చేయడం జరిగింది. అంతేకాకుండా భారత వ్యతిరేక, విద్వేషకర శక్తులకు కూడా మనం ఏమిటనేది చాటి చెప్పామని మంత్రి స్పష్టం చేశారు.

## గాజాపై అమానుషదాడులు..



గాజా : సామాన్యుల ప్రజలను లక్ష్యంగా చేసుకొని గాజాపై ఇజ్రాయిల్ అమానుషదాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి నుండి ఆదివారం వరకు ఇజ్రాయిల్ చేపట్టిన దాడుల్లో తొమ్మిమంది మరణించారు. వారిలో అధికంగా మహిళలు, పిల్లలు ఉన్నారని స్థానిక ఆరోగ్య అధికారులు తెలిపారు. దక్షిణ నగరమైన ఖాన్‌యూనిస్‌లోని తాత్కాలిక శిబిరాలపై రెండు దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా వారి తల్లిదండ్రులు మరణించారు. మూడవదాడిలో మరో పిల్లాడు మరణించాడని, మరో ఏడుగురు గాయపడ్డారని నాజర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ దాడులపై ఇజ్రాయిల్ స్పందించాల్సి వుంది. పదివారాలుగా గాజాలోకి సాయం వెళ్ల కుండా ఇజ్రాయిల్ అడ్డుకుంది. ఆహారం, మందులు మరియు ఇతర నిత్యావసరాలతో కూడిన దిగుమతులను రాకుండా అన్ని దారులను మూసివేసింది. ఆహార నిల్వలు తగ్గిపోతున్నాయని సహాయక బృందాలు పేర్కొన్నాయి. ఆకలితో అధికమంది మరణించవచ్చని హెచ్చరిస్తున్నాయి. సాయం అందేలా చూడాల్సిందిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి పెంచాలని ప్రపంచదేశాలను కోరుతున్నాయి.

## కావేరినదిలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త మృతదేహం

బెంగళూరు: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్‌వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు. 2022లో దేశం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ మైసూరులోని విశ్వేశ్వర నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అక్కమహాదేవి రోడ్డులో నివసిస్తున్నారు.

ఆయన స్కూటర్ నది ఒడ్డున దొరికింది. ప్రాథమిక దర్యాప్తులో అతను మూడు రోజుల క్రితం శ్రీరంగపట్నంలోని సాయిబాబా ఆశ్రమం సమీపంలోని నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. డాక్టర్ ఎస్ అయ్యప్పన్ మూడు రోజుల క్రితం తన ఇంటి నుండి బయటకు వెళ్లారు. అతను తిరిగి రాకపోవడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు.

తరువాత పోలీసులు గాలింపులు చేపట్టగా కావేరి నదిలో ఆయన మృతదేహం కనిపించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మైసూర్‌లోని కెఆర్ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు.

## సిరియాలో తిరిగి ఇళ్లకు చేరుతున్న ప్రజలు



న్యూయార్క్ : నిత్యం బాంబు పేలుళ్లు, దాడులతో సతమతమౌతున్న సిరియాలో ప్రజలు ఒక చోటు నుంచి మరొక చోటుకు వలస వెళ్లడం పరిపాటి. దీనికి తోడు బాంబులు, ఇతర పేలుడు పదార్థాలు, యుద్ధ పరికరాల తయారీ కర్మాగారాలు (ఆర్డినెన్స), మైనింగ్ కోసం వినియోగించే పేలుడు సామగ్రి కారణంగా సిరియా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. దీంతో ప్రాణ రక్షణ కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, పరిస్థితి సానుకూలంగా ఉన్నప్పుడు తిరిగి ఇళ్లకు చేరడం అక్కడ నిత్యకృతమైందని ఐక్యరాజ్యసమితికి చెందిన కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమన్ అఫైర్స్ (ఒసిహెచ్‌ఎ ఒచా) అధికారులు తెలిపారు. గత ఏడాది నవంబరు నుంచి 6.7 లక్షల మంది ఇలా స్వస్థలాలు వీడి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని చెప్పారు. అయితే మరో పది లక్షల మంది ఇతరులు తమ స్వస్థలాలకు తిరుగుముఖం పట్టారని పేర్కొన్నారు. పేలుళ్ల, వాటి దుష్ప్రభావాల కారణంగా గతేడాది డిసెంబర్ 8 నుండి 367 మంది చనిపోయారని, మరో 542 మంది గాయపడ్డారని తెలిపారు. బాధితుల్లో మూడింట ఒక వంతు చిన్నారులే కావడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. రక్షిత ప్రాంతాలుగా భావించి తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న చోట్ల మానవతా సాయం అవసరం చాలా ఎక్కువ ఉందని ఐరాస అధికారులు తెలిపారు.

ప్రధానంగా చిన్నారులకు పోషకాహారం, నీటి సరఫరా, జీవనోపాధి అకాశాల కల్పన అవసరమని తెలిపారు.

దాదాపు 80 లక్షల మంది సాయం అందజేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ప్రపంచ మానవాళి స్పందించాల్సివుందని తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## గిన్నెడు దానిమ్మ గింజలు తింటే..



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి. కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

## రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా?



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం. రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది.

ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.


## ఈ టీ అందరికీ మంచిది కాదట..!



ప్రస్తుత రోజుల్లో మనలో చాలా మంది సాధారణ టీకి బదులు లెమన్ టీని ఎంచుకుంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ జ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, శరీరం డిటాక్స్ అవడంలో సహాయపడతాయనే నమ్మకం వల్ల దీని వినియోగం పెరుగుతుంది. అయితే కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీన్ని తాగడం వల్ల మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. అలాంటి సందర్భాల్లో దీన్ని ఉపయోగించకపోవడం మంచిది. పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు.

ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు.

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది. పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.

గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది.

అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.



## గుండె పదిలంగా ఉండాలంటే..



రాత్రి నిద్రకు ముందు పాలను తాగడం అనేది చాలా మందికి ఆరోగ్యకరమైన అలవాటు. అయితే ఈ పాలకు ఖర్జూరం కలిపితే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. పాలు, ఖర్జూరం రెండూ శరీరానికి అవసరమైన పోషకాలు కలిగి ఉంటాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఖర్జూరం సహజంగా శక్తివంతమైన పండు. దీనిలో విటమిన్ ఞా, దీ, జ లాంటి పోషకాలు, అలాగే ఐరన్, పొటాషియం, మాంగనీస్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఖర్జూరాన్ని కొంత సమయం నానబెట్టి తీసుకోవడం వల్ల ఈ పోషకాలు మరింత శక్తివంతంగా శరీరంలో చేరవచ్చు. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతో సహాయపడుతుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలహీనత, కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తాయి. అప్పుడు ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖర్జూరంలో ఉండే మాంగనీస్, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మూలకాలు ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి. పాలు అందించే ప్రోటీన్, కాల్షియంతో కలిపి ఈ మూలకాలు ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. ఖర్జూరం, పాలు కలిసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మంపై ఎలర్జీలు, మంటలు, పొడిబారిన సమస్యలు ఉంటే.. ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. పాలు అందించే లాక్టిక్ ఆమ్లం చర్మాన్ని శుభ్రపరుస్తుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల చర్మం మెరుస్తుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. ఈ రెండింటిలో ఉండే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషకాన్ని అందించి కండరాల పునరుద్ధరణను వేగవంతం చేస్తుంది. ముఖ్యంగా శారీరక శ్రమ చేసిన తర్వాత పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. పాలతో ఖర్జూరం తీసుకోవడం వలన రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తప్రసరణ పెరగడంతో శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ సమర్థంగా అందుతుంది. దీని వల్ల శక్తి స్థాయి పెరుగుతూనే.. ముఖానికి సహజమైన కాంతి కూడా వస్తుంది. ఇలా పాలతో ఖర్జూరం కలిపి తాగడం ద్వారా శరీరానికి శక్తి, ఆరోగ్యం, అందం అందుతాయి.

## పుచ్చకాయ ఆరోగ్య ప్రయోజనాలు...

వేసవిలో పుచ్చకాయం తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. పుచ్చకాయ మాత్రమే కాదు.. దాని గింజలు, దాని తొక్క కూడా ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఇందులో హాని కంటే ఎక్కువ మేలు చేసే కారకాలు అధికంగా ఉంటాయట. వేసవిలో పుచ్చకాయ తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. పుచ్చకాయ మాత్రమే కాదు.. దాని గింజలు, దాని తొక్క కూడా ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఇందులో హాని కంటే ఎక్కువ మేలు చేసే కారకాలు అధికంగా ఉంటాయి. పుచ్చకాయ తినంగా మిగిలిన తొక్క మీరూ వృధాగా పారవేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే.. దీన్ని అందానికి మెరుగులు దిద్దడానికి ఉపయోగించవచ్చు. ముఖ్యంగా వేసవిలో వేడికి చర్మం కమిలిపోయి నలుగు రంగులోకి మారుతుంది. ఇలాంటప్పుడు పుచ్చకాయ తొక్కలోని తెల్లటి భాగాన్ని చర్మనికి వినియోగిస్తే.. చర్మం పూర్వపు రంగును సంతరించుకుంటుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. మిక్సర్‌లో పుచ్చతొక్కలను వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ రసాన్ని ముఖం, చేతులు, కాళ్ళపై రాసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల ఎండ వల్ల ఏర్పడిన టాన్ మాయమై తాజాదనం వస్తుంది. ఇలా కనీసం వారానికి రెండుసార్లు చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఈ వేసవిలో ముఖంపై మొటిమలు వస్తుంటే.. పుచ్చకాయ తొక్కలోని తెల్లటి భాగంతో రోజ్ వాటర్ కలిపి పేస్ట్ లా చేసుకుని.. దీన్ని మొటిమల మీద రాసుకోవాలి. ఇలా చేస్తే మొటిబలు చిటికెలో మాయం కావడం చూస్తారు. పుచ్చకాయ తొక్కలో విటమిన్లు ఎ, సి, లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది చర్మ గాయాలను నయం చేస్తుంది. పుచ్చకాయ తొక్క చర్మాన్ని మెరుస్తూ ఉండటానికి కూడా సహాయపడుతుంది.

# సినిమా



## ఇది సూపర్'హిట్' బొమ్మ.. ఒకేచోట కలిసిన టాలీవుడ్ దర్శకులు

నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో శైలేశ్ తాజాగా తోటి దర్శకులతో మీట్ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "కష్ట సమయాల్లో నాకు తోడుగా నిలిచిన వ్యక్తులతో నా విజయాన్ని పంచుకోవడం కంటే మంచి మార్గం ఏముంటుంది. టాలీవుడ్‌లోని మేమంతా (ఫొటోలోని దర్శకులను ఉద్దేశించి) ఎప్పుడూ టచ్‌లోనే ఉంటాం. యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూనే ఉంటాం. సినిమాలను కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. ఇదే కుటుంబం అంటే" అని శైలేశ్ కొలను రాసుకొచ్చారు. ఈ ఫొటోలో సాయి రాజేశ్, బుచ్చిబాబు, శివ నిర్వాణ, అనుదీప్, మున్నా, పవన్ సాధినేని, రాహుల్ సాంకృత్యాయన్, భరత్ కమ్మ, చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ, శ్రీరామ్ ఆదిత్య, సందీప్ రాజ్, వెంకీ కుడుముల, వశిష్ఠ, హసిత్, వివేక్ ఆత్రేయ, సాగర్ కె.చంద్ర వంటి దర్శకులను చూడొచ్చు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.



## 'మహావతార్: నరసింహ' గ్లింప్స్ విడుదల

హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న భారీ యానిమేటెడ్ చిత్రం 'మహావతార్: నరసింహ'.. తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. ఆపై సినిమా రిలీజ్ తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. కేజీఎఫ్,సలార్,కాంతార వంటి భారీ ప్రాజెక్ట్‌లను నిర్మించిన ఆ సంస్థ దర్శకుడు అశ్విన్ కుమార్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ప్రీమియర్‌ను గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(ఇఫ్ఫీ)లో ప్రదర్శించారు. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో జులై 25న ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు. సామ్ సీఎస్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండగా.. శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్‌లు నిర్మిస్తున్నారు. మహావతార్ సిరీస్‌లో భాగంగా వస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం. అయితే, ఈ కథకు సీక్వెల్‌గా ఇతర అవతారాలతో పలు సినిమాలు రానున్నాయన మేకర్స్ హిట్ ఇచ్చారు. యానిమేషన్‌లో ఈ చిత్రం ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తుందని దర్శకుడు తెలిపారు. ప్రహ్లాదుడి చరిత్ర, విష్ణువుకు, హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఇందులో చూపిస్తున్నట్లు అశ్విన్ చెప్పారు. దీన్ని రూపొందించడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పట్టింని ఆయన చెప్పారు. మహావతార్ సిరీస్‌లో రానున్న తొలి సినిమాగా 'మహావతార్: నరసింహ' తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా ఇతర అవతారాలతో మరో రెండు సినిమాలు రాబోతున్నట్లు తెలుస్తోంది.



## డబ్బింగ్ షురూ.. ప్రభాస్ 'ది రాజా సాబ్' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ప్రభాస్ వచ్చే వారం నుంచి తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రోడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

## సంతానం 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' ట్రైలర్ విడుదల

తమిళ నటుడు సంతానం నటించిన 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా మే 16న విడుదల కాబోతుండగా.. 'డిల్లుకు దుడ్డు' సిరీస్‌లో రాబోతున్న నాల్గవ చిత్రం, ఈ సినిమాకు ఎస్.ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, గీతికా తివారీ, యషికా ఆనంద్, కస్తూరి శంకర్, నిజల్గల్ రవి, మారన్, రాజేంద్రన్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. సినిమాకు రివ్యూలు ఇస్తూ వాటిని ఫ్లాప్ చేస్తుంటాడు సంతానం. అయితే సంతానం రివ్యూ వలన నష్టపోయిన ఒక వ్యక్తి దెయ్యం అయ్యి అతడిపై పగబట్టి.. ఒక లూప్‌లో పడేస్తాడు. అయితే ఆ లూప్‌లో చిక్కుకుపోయిన సంతానం మొట్ట రాజేంద్రన్ బయటకి ఎలా వచ్చారు అనేది ఈ సినిమా కథని తెలుస్తుంది. కామెడీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఆర్యా 'ది షో పీపుల్' మరియు వెంకట్ బోయనపల్లి 'నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్' బ్యానర్‌లపై నిర్మించారు.




## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. చ%చీ=చీవవశ్రీ% అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి 'డ్రాగన్' అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.



# ఏజెన్సీలో గిరిజనులకే వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి

వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు" అని సిఎం అన్నారు.

జీవో నెంబర్ 3 పునరుద్దరిస్తాం

జీవో నెంబర్ 3 పునరుద్దణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్దరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్దరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్దిని




గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని... ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

మూడు ఆప్షన్లు..

జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యెక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్టు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సిఎం దష్టికి తీసుకువచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని...ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్దరించడం లేదా...అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలి" అని సిఎం అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు...విద్య%-%వైద్య సదుపాయాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# కేశినేని యూ టర్న్...

**విజయవాడ :** బెజవాడ పాలిటిక్స్ మళ్లీ హీటెక్కుతున్నాయి. మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి యాక్టివ్ అవుతున్నారు. రాజకీయంగా ఆయన త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. తిరిగి వైసీపీలో యాక్టివ్ అవ్వాలని ఆయన యోచిస్తున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నానిని పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. ఆయన సోదరుడు కేశినేని చిన్నిని పార్టీలోకి తీసుకు వచ్చి మంచి స్థానం ఇచ్చింది. అయితే ఆగ్రహించిన కేశేనేని నాని టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్లిపోయారు 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేశినేని నాని సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు.రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే ఆయన తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. తనకు విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే తిరిగి వైసీపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. పదేళ్ల పాటు అనుభవించిన దర్పం, రాజకీయానికి దూరం కావడం ఇష్టం లేని నాని తిరిగి ఫ్యాన్ వైపు చూస్తారంటున్నారుకేశినేని నాని తొలుత బీజేపీ చేరాలనుకున్నా కూటమిలో టీడీపీతో కలసి ఉండటంతో తనకు బెజవాడ టిక్కెట్ దొరకదని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బీజేపీ వైపు కాకుండా తిరిగి వైసీపీలోనే యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. మంచి సమయం చూసుకుని ఆయన తిరిగి వైసీపీలో యాక్టివ్ అవుతారని బెజవాడలో టాక్ బలంగా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం పై ఏడాది పాలనలో ఏర్పడిన అసంతృప్తి ఈసారి



తన గెలుపునకు ఖచ్చితంగా కారణమవుతుందని భావిస్తున్నారు. తనను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయాలంటే రాజకీయాలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారని, అందుకే త్వరలోనే కేశినేని భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడే అవకాశముందని తెలిసింది.అందుకే ట్రయల్ లో భాగంగా తన సోదరుడు, ప్రస్తుత విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై రోజూ ఆరోపణలు చేస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ రోజుకొక పోస్టు పెడుతున్నారు. విశాఖలో ఉర్సా సంస్థలకు భూముల కేటాయింపు నుంచి విమర్శలు మొదలుపెట్టిన కేశినేని నాని తాజాగా మద్యం కుంభకోణంలో కూడా చిన్ని ప్రమేయం ఉందన్నట్లు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇదంతా తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ అంటూ టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. అయినా వెనక్కు తగ్గని కేశినేని నాని విజయవాడ ఎంపీపైన, తన సోదరుడినే లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండటంతో బెజవాడ ఎంపీగా పోటీ చేయడానికేనని విశ్లేషకులు కూడా అంటున్నారు. మరి ఎప్పుడు ప్రకటన వస్తుందన్నది చూడాలి. ఈ నేపథ్యంలోనే బెజవాడ పాలిటిక్స్ హీటెక్కాయి.

# మద్యం కుంభకోణంలో తవ్వేకొద్ది విస్తుపోయే నిజాలు

**నెల్లూరు :** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే సిఐడి ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టింది. అటు తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఏర్పాటయింది. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి దర్యాప్తు బృందం విచారణను కొనసాగించింది. దాదాపు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో చాలామంది అనారోగ్యానికి గురైనట్లు నిపుణుల కమిటీ సంచలన నివేదిక ఇచ్చింది. కాలేయంతో పాటు నాడీ సంబంధిత వ్యాధులు భారీగా పెరిగాయని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈడి ఎంట్రీ ఇచ్చింది. సిట్ దర్యాప్తు నివేదిక అనుగుణంగా విచారణ చేపట్టేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది.మద్యం కుంభకోణం పై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. అదే సమయంలో నిపుణుల కమిటీ సైతం అప్పటి మద్యంతో జరిగిన అనారోగ్య అనర్థాలను గుర్తించే పనిలో పడింది. అయితే నిపుణుల విచారణలో సంచలన అంశాలు బయటపడ్డాయి. 2019 నూతన మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. అయితే ఈ దుకాణాల్లో లభించిన మద్యం తాగిన వారిలో కాలేయవ్యాధులు రెట్టింపు అయ్యాయి. సాధారణంగా మద్యం తాగితే కాలేయ వ్యాధులు సంక్రమిస్తుంటాయి. 2014 నుంచి 2019 మధ్య 14 వేల వరకు ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధులు.. 2019 తర్వాత రెట్టింపు అయ్యాయి. రికార్డు స్థాయిలో 29,369 కి పెరిగాయి. ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100% రుగ్మతలు పెరిగాయి. నాడీ సంబంధిత వ్యాధుల పరిస్థితి కూడా అలానే ఉంది. ఏకంగా నాడీ వ్యాధులు 892 శాతానికి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మద్యం తాగిన వారిలో 2014 నుంచి 2019 మధ్య నాడి సంబంధిత వ్యాధిగ్రస్తులు 1276 మంది ఉంటే.. 2019 తర్వాత ఆ సంఖ్య 12,663 కు చేరడం విస్మయ పరుస్తోంది.కిడ్నీ వ్యాధులు, మానసిక రుగ్మతలకు అప్పటి మద్యం కారణమని తాజా విచారణలో వెల్లడయ్యింది. 2019 అక్టోబర్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రారంభించింది. అయితే అంతకుముందు అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు అందుబాటులో ఉండేవి. కానీ దేశంలో ఎక్కడా చూడని, వినని మద్యం బ్రాండ్లు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో లభించేవి. అప్పట్లో నాసిరకం మద్యం అమ్మకాలపై విపక్షాలు గట్టిగానే ప్రశ్నించాయి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెట్టింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం డిస్టలరీలన్నీ వైయస్సార్సీపీ నేతల వేనని ఆరోపణలు ఉన్నాయి. ఏ కంపెనీ కమిషన్లు ఎక్కువగా ముట్టచెబితే వాటి సరఫరాకు అప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేది. మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన రాజ్ కసిరెడ్డి నేతృత్వంలో అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు హైదరాబాదులో ఈ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రతి మద్యం సీసా పై 50 రూపాయల కు తగ్గకుండా కమిషన్లు దండుకున్నారని సిట్ దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. నాసిరకం మద్యం సరఫరా చేసి.. ప్రజారోగ్యానికి భంగం వాటిల్లినట్లు అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. చాలా రుగ్మతలతో ప్రజలు చనిపోయారు. కానీ అవన్నీ నాసిరకం మద్యం వల్లేనని ఆరోపణలు వచ్చినా.. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస స్థాయిలో కూడా స్పందించలేదు.ఇప్పటివరకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ చేపట్టింది. విచారణలో తేలిన అంశాలను.. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈడి మరోసారి దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా దర్యాప్తులో పలు అంశాలపై దృష్టి పెట్టింది. అప్పట్లో జాతీయ ప్రీమియం బ్రాండ్లను పక్కనపెట్టి.. వైయస్సార్ కాంగ్రెస్ నేతలకు చెందిన కంపెనీల నుంచి, కమిషన్లు ఎక్కువగా ఇచ్చిన సంస్థల నుంచి మద్యం ఆర్డర్ చేసినట్లు పక్కా ఆధారాలు సేకరించినట్లు సమాచారం. జాతీయస్థాయిలో పేరుమోసిన ప్రీవియం మద్యం బ్రాండ్లను పక్కనపెట్టి.. ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్డు ఫ్రెండ్స్ విస్కీ, డేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హాట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ప్రాణులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేశారని తాజాగా తేలింది. కేవలం నాసిరకం మద్యంతో ఏపీ ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లిందని తెలియడం సంచలనం కలుగుతోంది.

## అత్యవసర పనులూ నాణ్యతగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమీషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. గుర్రపుడెక్క, తూటికాడ వంటి వాటి తొలగింపుకోసం, మందుల పిచికారీకి డ్రోన్లు సైతం వినియోగించుకోవాలని సూచించారాయన. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లు పిలవడానికి అనుమతిచ్చిందని, నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేపట్టడం యొక్క ప్రధాన లక్ష్యం, 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్దలను సాధారణ స్దితికి తీసుకురావడం అని ఆయన అధికారులకు సూచించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్దితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్ కు ఇవ్వాలని ఆదేశించారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలి.ఇలా పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎట్టి పరిస్దితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి నిమ్మల రామానాయుడు, గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యత తో పూర్తి చేయాలని ఆదేశించారు.

## నర్సుల సేవలు అమోఘం

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు.

## ప్రతి ఏటా నర్సులకు అవార్డులు

**అమరావతి :** ప్రతి ఏటా నర్సులకు అవార్డులు ఇస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్, మిడ్‌వైఫ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవలందించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. తమ పవిత్ర వత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హక్కుల గురించి మాట్లాడుతున్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దక్పథంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీ.ఎస్.వీ.ఎల్. నర్సింహమ్ మాట్లాడుతూ నర్సుల ఉద్యోగ అవకాశాల్లో మెరుగుదల కోసం విదేశీ భాషల్లో శిక్షణను అందించనున్నామన్నారు. దీనివల్ల గ్లోబల్ గా మన వాళ్లు నర్సుల పోస్టులను అందుకోగలరన్నారు.

**అవార్డులు వీరికే..**

రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవార్డుల్ని అందుకున్నవారిలో విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్ఆర్ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పిహెచ్‌సి ఎంపిహెచ్‌డబ్ల్యు పి. రోహిణి, జంగారెడ్డిగూడెం ఎన్ఎంఎన్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్సు మేడిడి నిరీక్షణ కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. గంగాభవాని ఉన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (అకడమిక్) డాక్టర్ రఘునందనరావు, ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అండ్ మిడ్ వైఫ్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ కే. సుశీల, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీ. వెంకటేశ్వరరావు, ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జెనీ కెంప్, డిప్యూటీ డైరెక్టర్ (నర్సింగ్) ఎస్. జ్యోతి, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరలు పాల్గొన్నారు.

## రాజకీయాలకు గల్లా ఫ్యామిలీ దూరమేనా



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో గల్లా కుటుంబం రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ఇక ఆ కుటుంబం నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే వారు కూడా కనిపించడం లేదు. గల్లా అరుణ కుమారి వృద్ధాప్యంతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇక ఆమె కుమారుడు గల్లా జయదేవ్ కూడా గతంలో గుంటూరు ఎంపీగా రెండు సార్లు గెలిచి తర్వాత 2024 ఎన్నికలకు ముందు తాను రాజకీయాలకు కొంతకాలం విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. 2024 జరిగిన ఎన్నికల్లోనూ కూటమికి వీచిన బలమైన గాలిలో గల్లా జయదేవ్ ఖచ్చితంగా విజయం సాధించే వారు. మరోసారి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యేవారు. అంతా బాగుంటే కేంద్ర మంత్రిగా కూడా అయ్యేవారు. కానీ తనంతట తానే తప్పుకోవడంతో ఆయన స్థానంలో గుంటూరు ఎంపీగా పోటీ చేసి గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రమంత్రి అయ్యారు.2024 ఎన్నికలకు ముందు గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. అయితే కొద్దికాలమేనని, తాను మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ఆయన తెలిపారు. వ్యాపారాలను గాడినపెట్టేందుకు వాటిని విస్తరించేందుకే గల్లా జయదేవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రాజకీయాల్లో ఉండి వ్యాపారాలు చూసుకోవడం కష్టమని భావించి ఆయన వ్యాపారాలకే ప్రాధాన్యత ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎప్పుడైనా మళ్లీ ఎంట్రీ ఇవ్వవచ్చని, వ్యాపారాలు ఒకసారి దెబ్బతింటే అన్ని రకాలుగా కోలుకోలేకుండా పోతామని ఆయన అంచనా వేసి ఈనిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో వాస్తవాలు చాలా ఉన్నాయనే అనుకోవాలి.కానీ ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చినా ఆయన పోటీచేయడానికి ఎక్కడా ఖాళీలేదు. గుంటూరు నియోజకవర్గానికి టీడీపీ నేతగా పెమ్మసాని చంద్రశేఖర్ వచ్చారు. ఆయన కూడా వ్యాపారవేత్త. ఎంపీలలోనే అత్యంత సంపన్నుడు కూడా. గుంటూరు జిల్లాకు స్థానికుడు. ఆర్థికంగా బలవంతుడు. ఇక గుంటూరు నియోజకవర్గం మాత్రం గల్లా జయదేవ్ చేతుల్లోకి మళ్లీ రాదన్నది కూడా అంతే వాస్తవం. పెమ్మసానిని కాదని గల్లా జయదేవ్ కు భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇచ్చే అవకాశం అస్సలు ఉండదు. అందుకే ఇక గుంటూరు నియోజకవర్గం గల్లా రాజకీయ డైరీ నుంచి కొట్టి వేయక తప్పదని ఆయనకు అర్థమయింది. అందుకే రాజకీయాలకు దూరంగా ఉన్నారు.పరిస్థితుల్లో గల్లా జయదేవ్ కు 2029 ఎన్నికల్లో ఏ నియోజకవర్గం ఖాళీ లేదు. కూటమి పార్టీలు మళ్లీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండటంతో అన్ని ప్రధానమైన పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీలకు చెందిన నేతలున్నారు. ఇక శాసనసభకు పోటీ చేసే ఆలోచన లేదు. వారి కుటుంబానికి అడ్డాగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో కూడా ఇప్పుడు పులవర్తి నాని ఉన్నారు. పైగా శాసనసభకు పోటీ చేసే ఆలోచనలో గల్లా జయదేవ్ లేరు. ఇక ఏదైనా ఛాన్స్ ఉంటే రాజ్యసభకు మాత్రమే ఆయన వెళ్లాల్సి ఉంటుంది. సామాజికవర్గం పరంగా చూసినా ఇప్పట్లో ఆఅవకాశం లేదన్నది కూడా అంతే నిజం. అందుకే గల్లా కుటుంబానికి రాజకీయానికి దాదాపుగా దూరమయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.